## ఆర్టీసిలో మహిళలకు, వృద్దులకు బంపర్ ఆఫర్

**- రూ.100 చెల్లిస్తే 60కిలో మీటర్లు రానుపోను ప్రయాణం : తాండూరు డిపో మేనేజర్ సమత**

**తాండూరు, జూన్ 17, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(టిఎస్ఆర్టీసి) మహిళలకు, వృద్దులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. పల్లె వెలుగు బస్సులో రూ.100 చెల్లిస్తే 60కిలో మీటర్ల పరిధిలో రానూపోను ప్రయాణించేందకు వెసులుబాటు కల్పించింది. ఇందుకోసం ప్రత్యేకంగా టి-9టికెట్‌ను ప్రవేశ పెట్టారు. టిఎస్ఆర్టీసి ఎండీ వీసీ సజ్జనార్ ఆద్వర్యంలో ప్రవేశ పెట్టిన టి-9టికెట్ సేవలను ఆదివారం నుండి తాండూరు డిపోలో కూడ ప్రారంభిస్తున్నట్లు డిపో మేనేజర్ సమత శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రయాణికులకు ఆర్థికభారం తగ్గించేందకు టిఎస్ఆర్టీసి కీలక నిర్ణయం తీసుకుందని, పల్లెవెలుగు బస్సులో ప్రయాణించే మహిళలు, సీనియర్ సిటిజన్ల కోసం టి-9 టికెట్ అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 6గటంల వరకు మాత్రమే ఈ టికెట్ చెల్లుబాటు అవుతుందని చెప్పారు. ఈ టికెట్ ద్వార ఒక్కొక్కరికి రూ.20నుండి రూ.40 వరకు ఆదా అవుతుందని అన్నారు. ఈ సేవలను ఆదివారం నుండి తాండూరు డిపోలో ప్రారంభిస్తు న్నట్లు తెలిపారు. టి -9టికెట్ సేవలను మహిళలు, వృద్దులు వినియోగించుకోవాలని డిపో మేనేజర్ సమత కోరారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్

**ధారుర్ జూన్17,ప్రభాతవార్త :** ధారుర్ మండల పరిధిలోని నాగ సముందర్,రుద్రారం గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను శనివారం తహసీల్దార్ భువనేశ్వర్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్ తాగునీరు సౌకర్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నాయబ్ తహసీల్దార్ విజయ్ నాయక్,పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.



పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న తహసీల్దార్ భువనేశ్వర్

# గిరిజనుల జీవితాల్లో గణనీయమైన మార్పు

**- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి**



మాట్లాడుతున్న విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి.

**మహేశ్వరం, జూన్ 17, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తరువాత గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపిన గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని, గిరిజనుల జీవితాల్లో గణనీయమైన మార్పు కోరుతూ వారి ఆచార వ్యవహారాలను, సంస్కృతి సంప్రదాయాలను గౌరవించి, గిరిజన జీవన ప్రమాణాలను మెగురు పరిచే ఎన్నో వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తూ గిరిజన బాంధవుడుగా గిరిజనుల మనస్సుల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మహేశ్వరం నియోజకవర్గం ఉప్పుగడ్డ తండాలల్లో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ గిరిజోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... 9 ఏళ్ల తెలంగాణ ప్రభుత్వం సాధించిన ప్రగతిని మననం చేసుకునేందుకు ఈ దశాబ్ది ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్‌లో బంజారా భవన్, ఆదివాసి భవన్ నిర్మాణం, కుమ్రంభీం జయంతి, సేవాలాల్ మహారాజ్ జయంతి, సమ్మక్క సారక్క జాతర, అందుకోసం భారీగా నిధులు వెచ్చిస్తున్న తీరును, వివిధ జాతరలకు ప్రభుత్వం అందిస్తున్నఆర్థిక సాయం, తదితర వివరాలను వెల్లడించారు. గిరిజనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని,వాటిని అవగాహన చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తండాలను అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో ప్రతీ 500 జనాభా గల తండాలను గ్రామ పంచాయతీల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గిరిజన గ్రామాలలో రోడ్లు, మురికి కాల్వలు, వీధి లైట్లు, వైకుంఠ దామాలు, క్రీడా ప్రాంగణాలు వంటివి, మౌళిక వసతులు కల్పించడం జరిగిందని మంత్రి వివరించారు. సేవాలాల్ జయంతి, గిరిజన సంస్కృతిని వివరించే విధంగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతున్నాయని అన్నారు.. కొత్తగా ఏర్పాడిన పంచాయతీలకు భవనాలు నిర్మాణం కోసం ఈ రోజు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. గిరిజన ఆడపిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్ల చేయకుండా వారు కోరిన విధంగా ఉచిత విధ్యను ప్రభుత్వం అన్ని సౌకర్యాలతో అందిస్తున్నారని, భోజనం, పుస్తకాలు, బట్టలు, ఉపకార వేతనాలు, తదితర వస్తువులు సమకూర్చడం జరుగుతున్నదని, వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలకు స్వయం సహాయక బృందాలు ఏర్పాటు చేసి రుణాలు అందిస్తున్నామని తెలిపారు. మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఆశ ఏఎన్ఎంలు ఇంటింటికి వచ్చి ఆరోగ్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ, ప్రభుత్వ సంకల్పానికి తోడ్పాటు అందించి సహకరించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ అనిత హరినాథ్‌రెడ్డి మాట్లాడుతూ... మారుమూల గిరిజన తండాల నుంచి 3146 గిరిజన గ్రామ పంచాయతీ స్థాయికి తీసుకురావడంతో పాటు 6 నుంచి 10 శాతానికి రిజర్వేషన్లు కల్పించిన విప్లవాత్మక ఘనత తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్‌దే నని అన్నారు. గడిచిన 9ఏళ్ల కాలంలో గిరిజనాభ్యుదయానికి 53 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, త్రాగునీరు, సాగునీరు సదుపాయలు కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ మేయర్ దుర్గా దీప్లా, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రామేశ్వరి దేవి, మండల పరిషత్ అధ్యక్షుడు రాఘుమారెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు సునితాహన్యానాయక్, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజునాయక్, మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ బీసీసెల్ ఛైర్మన్ మల్లేష్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు చంద్రయ్య, రవినాయక్, వెంకటేశ్వర్‌రెడ్డి, చంద్రయ్యముదిరాజ్, సయ్యద్ హాజీమ్‌అలీ, బాలయ్య, కరుణాకర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ ఈశ్వర్‌నాయక్, పాండు నాయక్, ఎం.నవీన్, సీతారాంనాయక్, బి.నర్సింహ్మాయాదవ్, అంబోతు గోపాల్‌నాయక్, పలు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన గిరిజన మహిళలు

## అక్రమ కట్టడాల కూల్చివేత

**-ఆర్‌బినగర్‌లో సంఘటన**



అక్రమ కట్టడాలను కూల్చితున్న దృశ్యం

**శంషాబాద్ జూన్17,ప్రభాతవార్త :** శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆర్‌బి నగర్ కాలనీలో బస్టాండ్ సమీపంలో రోడ్డును ఆక్రమించి నిర్మిస్తున్న అక్రమ కట్టడాన్ని మున్సిపల్ అధికారులు శనివారం కూల్చివేశారు.కాలనీలో 30 అడుగుల రోడ్డు ఉండగా కోటేశ్వర్ అనే వ్యక్తి రోడ్డును ఆక్రమించి లిఫ్ట్ నిర్మాణం కోసం పనులు చేపట్టారు.దీనిపై అభ్యంతరం చెబుతూ స్థానికులు మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.సంఘటన స్థలానికి వచ్చిన మున్సిపల్ అధికారులు పనులను నిలిపివేయాలని ఆదేశించి వెళ్లారు.అక్రమ కట్టడం కూల్చివేయడం పట్ల స్థానికులు సంతోసం వ్యక్తం చేశారు.ఇప్పటికే రోడ్డు కుదించకపోయి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారాయని ఉన్న రోడ్డును కూడా ఆక్రమించి నిర్మిస్తే తిగడానికి కూడా వీల్లేకుండా మారుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు.మున్సిపల్ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వారు ఆశించారు.

## ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ



రికార్డులను పరిశీలిస్తున్న డీసీహెచ్ఎస్ అధికారి డాక్టర్ వరదాచార్యులు

**ఆమనగల్లు, జూన్17, ప్రభాతవార్త:** ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రిని శనివారం జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ (డీసీహెచ్ఎస్) అధికారి డాక్టర్ వరదాచార్యులు ఆకస్మికంగా సందర్శించారు. స్థానిక వైద్యాధికారులతో మాట్లాడి ఆసుపత్రి పనితీరుపై సమీక్ష నిర్వహించారు. కార్యాలయ రికార్డులు, గదులు, పరిసరాలు, భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిహెచ్‌సీలో ప్రసవాల సంఖ్యను మరింత పెంచాలని సూచించారు. సిబ్బంది అంకితభావంతో విధులు, సమయ పాలన పాటించాలని ఆదేశించారు. అలసత్వం ప్రదర్శించే సిబ్బందిపై శాఖపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజలకు నమ్మకం కలిగేలా నడుచుకోవాలని కోరారు. కుక్కకాటు, పాముకాటు వ్యాక్సిన్స్ అందుబాటులో ఉంచాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌సి వైద్యులు నాగరాజు, డాక్టర్ జయశ్రీ, హెడ్ ఏసుమని, సీనియర్ ఫార్మసిస్టు ఇందిరా, సునీత, కళమ్మ, శేఖర్, గోపాల్‌రెడ్డి, వెంకటయ్య, శ్రీను, సురేష్, ఆనంద్, మంగ, శారద, సలీమా తదితరులు ఉన్నారు.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 17, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా పరిధిలోని దుండిగల్ ఎయిర్‌పోర్టు అకాడమీకి విచ్చేసిన భారత రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ ఘనంగా స్వాగతం పలికారు. శనివారం మేడ్చల్ జిల్లా పరిధిలోని దుండిగల్ ఎయిర్‌పోర్టు అకాడమీలో జరిగే పేరెడ్ కార్యక్రమంలో పాల్గొనటానికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విచ్చేశారు. అయితే నగరంలోని భేగంపేట్ ఎయిర్‌పోర్టు నుంచి దుండిగల్ విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో రాష్ట్రపతి విచ్చేయటంతో మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ దుండిగల్ ఎయిర్‌పోర్టులో ఘనంగ స్వాగతం పలికారు. దుండిగల్ ఎయిర్‌పోర్టు అకాడమీలో కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పేరెడ్ కార్యక్రమాన్ని ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. దీంతో జిల్లా కలెక్టర్ రాష్ట్రపతికి ఘనంగ స్వాగతం పలికారు.

## అఘాయిత్యాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** మహిళలు,ఆడపిల్లలపై అఘాయిత్యాలకు పాల్పడే వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కోటిరెడ్డి పేర్కొన్నారు.శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్షా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....రాబోయే రోజులలో ఎలక్షన్స్ రానున్నందున ప్రతి ఒక్కరూ ఎలక్షన్ సంబంధిత విషయాలపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని, తమ తమ పోలీసు స్టేషన్ పరిధిలలో గతసారి ఎలక్షన్‌లో జరిగిన సంఘటనలు మరియు నమోదు అయినా కేసుల పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎన్‌బిడబ్ల్యులు పాత నేరస్థులపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రతి ఒక్కరూ గ్రామాలపైన అవగాహన పెంచుకోవాలని,ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా విధులు నిర్వహించాలని తెలిపారు.అనంతరం జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో జిల్లాలో పోలీస్ స్టేషన్‌లలో నమోదు అయిన కేసుల పట్ల సమీక్షా నిర్వహించారు. ఇదివరకు నమోదు అయిన కేసుల వివరాలను తెలుసుకొని కేసులకు సంబంధించిన ఫైల్స్ పరిశీలించారు.అనంతరం అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ...పెండింగ్‌లో ఉన్నటువంటి కేసులను వెంటనే పూర్తి చేయాలని పోలీసు అధికారులందరూ రోడ్డు యాక్సిడెంట్‌లు ఆత్మహత్యలు జరుగుటకు కారణాలు తెలుసుకొని వాటిని తగ్గించాలని ఎక్కువగా నమోదు అవుతున్న పోలీస్ స్టేషన్‌లలో కలజాత బృందం అధికారులతో ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ శ్రీనివాస్,డిటిసి అదనపు ఎస్పీ మురళీదర్,వికారాబాద్ సబ్ అదనపు ఎస్పీ సత్యనారాయణ,పరిగి డిఎస్పీ కరుణాసాగర్ రెడ్డి,తాండూరు డిఎస్పీ శేఖర్ గౌడ్,జిల్లా ఇన్స్‌పెక్టర్‌లు ,సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌లు ఎస్ఐలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## మండుతున్న ఎండలతో జనాలు విలవిల

**-వర్షాకాలంలో భానుడి ప్రతాపం..జాడ లేని వరుణుడు**

**-మృగశిరకార్తెలోనూ తగ్గని ఉష్ణోగ్రత**

**ఘట్‌కేసర్, జూన్ 17, ప్రభాతవార్త:** ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో జనాలు ఉక్కపోతతో విలవిలలాడుతున్నారు. వేసవికాలం ముగిసినప్పటికి ఉష్ణోగ్రతలు మాత్రం తగ్గడం లేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రతి సంవత్సరం మృగశిరకార్తె రాగానే తొలకరి వర్షాలు పడి వాతావరణం చల్లబడుతున్నది. కానీ ఈసారి మాత్రం అందుకు భిన్నంగా వర్షాలు కురవకపోగా ఎండలు దంచి కొడుతున్నాయి. ఘట్‌కేసర్ మండలంలో 37 నుంచి 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత నమోదు అవుతుంది. వర్షాకాలంలోనూ భానుడు తన ప్రతాపం చూపిస్తుండటంతో పగలు బయటకు రావడానికి జనాలు బెంబేలెత్తిపోతున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎండల ప్రభావం ఉండటంతో ప్రజలు వేసవి వేడిమి, ఉక్కపోతతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎండ, వేడిమి తట్టుకోలేక ప్రజలు ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండలో పని చేసే భవన నిర్మాణ కార్మికులు, ఇతర కూలీలు వేడికి ఇబ్బందులు పడుతున్నారు. జనాలు మధ్యాహ్నం వేళల్లో ఇంటికే పరిమితమవుతున్నారు. మరోవైపు నైరుతి ఋతుపవనాల రాక కోసం అందరూ ఎదురుచూస్తున్నారు. వానలు వస్తే గానీ ఎండల తీవ్రత తగ్గే పరిస్థితి కనిపించడం లేదని భావిస్తున్నారు. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు సంభవించి ఎండలు తగ్గడం లేదని ఐఎండీ అధికారులు అంటున్నారు. నైరుతి ఋతుపవనాల సమయంలో ఎల్‌నినో ఉంటే వర్షాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంటుందన్నారు. వాతావరణ కాలుష్యం పెరిగిపోగా ఎల్‌నినో వల్ల సాధారణ వర్షపాతం కూడా తక్కువగా నమోదు అయ్యే ఆస్కారం ఉందని పేర్కొంటున్నారు. గత మే నెలలో వర్షాలు పడగా ప్రస్తుత వర్షాకాలంలో ఎండలు కాస్తుండటంతో వాతావరణ పరిస్థితులు తారుమారు అవుతున్నాయని జనాలు చర్చించుకుంటున్నారు. వేడిమి కారణంగా జనాలు పగలు, రాత్రిళ్లు ఏసీలు, కూలర్లు వినియోగిస్తుండటంతో విద్యుత్ వాడకం అమాంతం పెరిగిపోతున్నాది. పాఠశాలలు, కళాశాలలకు వచ్చి వెళ్తున్న విద్యార్థులు ఎండలతో ఇబ్బందులు పడుతున్నారు. ఎండ నుంచి ఉపశమనం పొందడానికి చెరుకురసం, కొబ్బరిబొండాలు, ఐస్‌క్రీమ్, లస్సీ, శీతల పానీయాలు సేవిస్తున్నారు.

## తండాలను అభివృద్ధి చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దే

**-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి - సైదోనిగడ్డ తండాలో గిరిజనోత్సవం**



పూజా కార్యక్రమంలో పాల్గొన్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి



గిరిజనోత్సవంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

**మేడ్చల్, జూన్ 17. ప్రభాతవార్త ః** గిరిజన తండాలను పంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మేడ్చల్ మండలంలోని సైదోనిగడ్డ తండాలో గిరిజనోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మంత్రి ముందుగా తండాల్లో భోగ్ బండార్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల చేతుల్లో తండాలు ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతుండేవని అన్నారు. దశాబ్దాలుగా వెనుకబాటు తనానికి గురైన గిరిజనులు ఆత్మగౌరవంతో బతికేలా ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు అనంతరం ఇచ్చిన మాట ప్రకారం సీఎం కేసీఆర్ తండాలనుగ్రామ పంచాయతీలుగా మార్చారని తెలిపారు. స్వయం పాలనతో తండాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయన్నారు. గిరిజనులు వృద్ధిలోకి వచ్చేందుకుగా పాఠశాలలు, గురుకులాలు, హస్టళ్లు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యాబుద్దులు నేర్పిస్తున్నారని అన్నారు. కార్పోరేట్ విద్యా సంస్థలకు దీటుగా నేడు భోజన వసతి కల్పించి ఆంగ్లమాధ్యమంలో విద్యాబోధన అందుతున్నదన్నారు. కేంద్రం ప్రభుత్వం గిరిజనులను మోసం చేసినా రాష్ట్ర ప్రభుత్వం వారిని అన్ని విదాల ఆదుకుంటూ అండగా నిలిచిందన్నారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలని, విద్యార్థులను సక్రమంగా చదివించి వృద్ధిలోకి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్మన్ శరత్‌చంద్రారెడ్డి, ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి, జడ్పిటిసి విజయనందరెడ్డి, జిల్లా రైతుబంధు అధ్యక్షుడు నందారెడ్డి, వైస్ ఎంపిపి వెంకటేష్, సర్పంచ్ సుజాత కిషన్ నాయక్, ఎంపిటిసి కుమార్, ఆర్డీఓ రవి, ఎంపిడిఓ పద్మావతి, నాయకులు ధన్‌రాజ్ నాయక్, రాజమల్లారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కిసన్ నాయక్, సంజీవ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు బోరుమోటార్ అందజేసిన ఎమ్మెల్యే



దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన దినోత్సవం సందర్భంగా చెంచు లబ్దిదారులకు వ్యవసాయ బోరు మోటార్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్

**కడ్తాల్,జూన్ 17 ప్రభాతవార్త :** భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం జూన్ 2 నుండి అవతరణ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిన తర్వాత తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో ప్రత్యేక గుర్తింపును తెచ్చుకుంది. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి కెసిఆర్ పని చేస్తున్నారని స్వరాష్ట్రంలో ప్రతి ఇంటింటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. శనివారం కడ్తాల్ మండలంలోని వాసుదేవ్‌పూర్ గ్రామంలో దశాబ్ది అవతరణ ఉత్సవాల్లో భాగంగా గిరిజన దినోత్సవం సందర్భంగా చెంచు లబ్దిదారులకు వ్యవసాయ బోరు మోటార్లను ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ హరీష్ అందజేశారు. ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పేదల ప్రభుత్వమని రైతుల ప్రభుత్వమని గ్రామాలలో చేతి కులవృత్తుల వారికి చేయూతనిచ్చిన ప్రభుత్వమని కొనియాడారు. కార్యక్రమంలో జడ్పీటిసి దశరథ్‌నాయక్, మండల రైతు సమన్వయ కన్వీనర్ జోగు వీరయ్య, ఆమన్‌గల్ మార్కెట్ కమిటి ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు లచ్చురాంనాయక్, ఎంపిడిఓ రామకృష్ణ, ఏఓ శ్రీలత, ఎంఈఓ సర్దార్‌నాయక్, పశువైద్య డా. భానునాయక్, మాజీ సర్పంచ్ నరెందర్, గ్రామ పెద్దలు, పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్లు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

## పల్లెప్రగతితో పట్టణాలుగా మారుతున్న గ్రామాలు : ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



పూడూరు మండలం కడ్మూరులో సిసిరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి,ఎంపిపి మల్లేశం,జడ్పీటిసి మేఘమాలగుప్తా తదితరులు

**పూడూరు, జూన్ 17, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పల్లెప్రగతి కార్యక్రమంతో గ్రామాలు పట్టణాలుగా అభివృద్ధి చెందుతున్నాయని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పేర్కొన్నారు.పల్లెప్రగతి కార్యక్రమంలో భాగంగా శనివారం పూడూరు మండలం పరిధిలోని అంగడిచిట్టంపల్లి,చెన్‌గోమల్,రేగడి మామిడిపల్లి,కుత్బుల్లాపూర్, మిట్టకంకల్, కడ్మూరు,మేడిపల్లి కలాన్ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9ఏళ్లలో జరిగిన అభివృద్ధి గతంలో ఏ ప్రభుత్వం కూడా చేయలేదన్నారు.రైతులకు 24 గంటల కరెంట్‌తోపాటు రైతుబంధు,రైతుభీమా పథకాలను,మిషన్ కాకతీయ.మిషన్ భగీరథల ద్వారా సాగు,తాగునీరు అందించిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు.ప్రతి గ్రామానికి తారు రోడ్లు,అంతర్గత సిసి రోడ్లను మంజూరి చేశామన్నారు.గతంలో వృద్ధులకు ఇస్తున్న 2వందల పించన్‌ను 2వేలు,వికలాంగులకు 4వేలు అందజేస్తున్నట్లు వివరించారు.గర్భిణీలకు అమ్మఒడి కెసిఆర్ కిట్,న్యూట్రిషన్ కిట్‌లు అందజేస్తున్నట్లు, చెరువుల్లో పూడిక తీతతో భగర్భ జలాలు పెరిగాయన్నారు. వెనుకబడిన కుల వృత్తులకు రూ.లక్షా ఆర్థికసాయం అందించడం జరుగుతుందని వివరించారు.కడ్మూరు గ్రామ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీర్చాలంటూ విద్యార్థులు ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వగా,సానుకూలంగా స్పందిస్తూ పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులను సమకూర్చాలని డిఈఓతో ఫోన్‌లో ఎమ్మెల్యే వివరించగా రెండుమూడు రోజుల్లో నియమించనున్నట్లు డిఇఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లేశం,జడ్పీటిసి మేఘమాల,సర్పంచులు మల్లిక,నిర్మలమహిపాల్‌రెడ్డి,పాపయ్య,బుచ్చన్న యాదవ్, శ్యాంకుమార్, ఎంపిటిసిలు నాగమణి,యాదమ్మ,మండల రైతు సమన్వయ సమితీ కన్వీనర్ రాజేందర్‌రెడ్డి,ఏఎంసీ మాజీ ఛైర్మన్ అజారుద్దీన్,పిఎసిఎస్ మాజీ ఛైర్మన్ నర్సింహ్మారెడ్డి,మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు అనంతరెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి మాణిక్యంగౌడ్,నాయకులు అజీమోద్దీన్,వై నర్సింహ్మారెడ్డి,రాంచెందర్‌రెడ్డి,రయీస్‌ఖాన్,అమీర్‌అలీ,లక్కం సత్యనారాయణ,సిహెచ్ నర్సింహ్మా,యాదవరెడ్డి, అబ్జల్,గౌస్,శ్రీనివాస్, పోచయ్య, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొనగా,అంగడి చిట్టంపల్లిలో జరిగిన కార్యక్రమానికి తమకు సమాచారం ఇవ్వలేదని సర్పంచ్ జయమ్మదాస్,ఉప సర్పంచ్ లక్ష్మీచెన్నయ్యగౌడ్‌లు ఆరోపించారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం

**బషీరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:**

అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు బషీరాబాద్ మండల పరిధిలోని పర్వత్ పల్లి అంగన్వాడిలో ప్రీ స్కూల్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఇందులో భాగంగా 3సంవత్సరాల విద్యార్థులకు అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఫిర్మాణ బేగం, ఉప సర్పంచ్ బ్రహ్మనంద రెడ్డి, అంగన్వాడి టీచర్ బాలమణి, కార్యదర్శి సంజీవ్ ఉన్నారు.

## డిటి వీరేష్ బాబు బదిలీ

**బషీరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** బషీరాబాద్ తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటి తహశీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న వీరేష్ బాబు కు వికారాబాద్ మండలానికి బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ఈ నెల 14వ తేదిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డిటి మాట్లాడుతూ ఎన్నికల ఉప తహశీల్దార్ గా బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. బషీరాబాద్ మండలంలో ప్రజలకు తక్షణ సేవలు అందించి మంచి పేరు తెచ్చుకున్నారు.

## పోలింగ్ స్టేషన్లను సందర్శించిన తహశీల్దార్

**బషీరాబాద్, జూన్ 17, ప్రభాతవార్త:** బషీరాబాద్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని మల్కాన్గిరి, కొర్విచెడ్, బషీరాబాద్, గోట్టిగ కుర్దు గ్రామాలల్లోని ఫోలింగ్ స్టేషన్ లను బషీరాబాద్ తహశీల్దార్ వెంకట స్వామి సందర్శించారు. అనంతరం ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు.

## ముచ్చర్లలో జరిగే మంచినీళ్ళ పండుగకు మంత్రి రాక

**కందుకూరు, జూన్ 17, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో బాగంగా 18 వతేదీ అదివారం తెలంగాణ మంచినీళ్ళ పండగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జెడ్పి టిసి బొక్క జంగారెడ్డి తెలిపారు. మండల పరిధిలోని ముచ్చర్ల త్రాగునీరు శుద్దీకరణ కేంద్రం దగ్గర జరిగే ఈ కార్యక్రమానికి స్తానిక శాసనసభ్యులు రాష్ట్ర విధ్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి ముఖ్య అథిదులుగా హాజరవు తున్నట్లు తెలిపారు ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి మండలంలోని సమస్త గ్రామాల ప్రతినిదులు స్తానిక ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అయన కోరారు. ఈ సందర్బంగా మంత్రి చేతుల మీదుగా కళ్యానలక్ష్మి చెక్కుల పంపినీ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## ప్రతిపాదిత రోడ్డులో నిర్మాణంపై ఫిర్యాదు

**ఘట్‌కేసర్, జూన్ 17, ప్రభాతవార్త:**

హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్‌లో ఉన్న ప్రతిపాధిత 36 మీటర్ల రోడ్డులో నిర్మాణం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డి.రాంరెడ్డి ఘట్‌కేసర్ మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశారు. బైపాస్ రహదారి పక్కన ఉన్న శ్రీనిధి నెస్ట్ వెంచర్ సర్వేనంబర్లు 505, 506, 557, 576/బి, 575/1-2, 570, 591లలో హెచ్ఎండిఏ మాస్టర్ ప్లాన్ ప్రకారం 36 మీటర్ల రోడ్డు ఘణాపూర్ పవర్‌గ్రిడ్ వరకు ప్రతిపాదనలో ఉందని తెలిపారు. మాస్టర్ ప్లాన్‌కు విరుద్దంగా ఇక్కడ రెండు అంతస్తుల భవనం నిర్మిస్తున్నారని విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని రాంరెడ్డి కోరారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ



కేశవరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగ నోట్‌బుక్స్‌ను పంపిణీ చేస్తున్న మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్, పాల్గొన్న నాయకులు, తదితరులు

**శామీర్‌పేట, జూన్ 17, ప్రభాతవార్త**

కేశవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగ నోట్ బుక్స్‌ను మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పంపిణీ చేశారు. దాత గోనె మహేందర్‌రెడ్డి ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే విచ్చేసి విద్యార్థులకు నోట్‌బుక్స్‌ను పంపిణీ చేశారు. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామ నాయకులు గోనె మహేందర్‌రెడ్డి సుమారు 16వేల రూపాయల విలువ గల 400 నోట్‌బుక్స్‌ను అందజేశారు. నీరజ్ స్కూల్‌కు మైక్‌సెట్‌ను ఉచితంగ అందజేశారు. టిపిసిసి ఉపాధ్యక్షులు తోటకూర జంగయ్యయాదవ్ 20వేల విలువ గల 10సీలింగ్ ఫ్యాన్లను విరాళంగ అందించటం జరిగింది. ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌కు మాజీ ఎమ్మెల్యే కెఎల్ఆర్ చేతుల మీదుగా వాటిని అందించగ వారికి ఆయన దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపిటిసి సభ్యులు జి.హన్మంత్‌రెడ్డి, మాజీ సర్పంచు బి.నర్సింలుయాదవ్, నాయకులు రవీందర్‌రెడ్డి, విశ్వేశ్, మల్లేశ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతులు కుటుంబాలకు ఆర్థిక సహాయం

**దోమ. జూన్ 17 ప్రభాతవార్త.**

మండల పరిదిలోని ఆయా గ్రామాలలో రోడ్డు ప్రమాదం, అనారోగ్యంతో వ్యక్తులు మృతి చెందడముతో ప్రజాప్రతినిదులు కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిదిలోని బొంపల్లి గ్రామములో దివిటి బెస్త నర్సిములు అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయంపై శనివారం నాడు గ్రామస్తులు పర్గి ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డికి, డిసిసిబి చైర్మెన్ బుయ్యని మనోహర్‌రెడ్డికి సమాచారం ఇవ్వడంతో వారు అందుబాటులో లేనందున తమ అనుచరుల ద్వారా కుటుంబసభ్యులకు అంత్యక్రియలకు 5 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. మండల పరిదిలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన సంగెం అంజిలయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ విషయంపై గ్రామస్తులు మనోహర్‌రెడ్డికి సమాచారం ఇవ్వడంతో తాను అందుబాటులో లేనందున తన అనుచరులను పంపించి కుటుంబ సభ్యులను పరామర్శింపజేశారు. మృతుని కుటుంబ సభ్యులకు 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. అయినాపూర్ గ్రామానికి చెందిన ఏర్పుమల్ల అంజిలయ్య అనారోగ్యంతో బాదపడుతున్నాడు. విషయం తెలుసుకున్న డిసిసిబి చైర్మెన్ మనోహర్‌రెడ్డి గ్రామానికి వెళ్ళి బాదితున్ని పరామర్శించి ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఖర్చుల కోసం 5 వేలు ఆర్థికసహాయం అందించారు. మండల పరిదిలోనిబ్రాహ్మన్‌పల్లి తాండా పీర్లగుట్ట తావడాకు చెందిన హేమ్లిబాయి పర్గి సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న వికారాబాద్ జిల్లా గిరిజన అద్యక్షులు గట్యానాయక్ అందుబాటులో లేనందున, గిరిజన జిల్లా విద్యార్థి సంఘం అద్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ ద్వారా కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల కోసం 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. గుండాల్ గ్రామానికి చెందిన మాల శశికళ రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న పర్గి మాజి ఎమ్మెల్యే రాంమెహన్‌రెడ్డి తాను అందుబాటులో లేనందున మండల కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు విజయకుమార్‌రెడ్డి ద్వారా 5 వేలు అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేశారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

**శామీర్‌పేట, జూన్ 17, ప్రభాతవార్త :** శామీర్‌పేట పెద్ద చెరువుకట్ట వంతెన కింద ఓ గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. శనివారం ఈ విషయం పోలీసులకు సమాచారం అందటంతో వెంటనే చేరుకుని విచారణ చేపట్టారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం గుర్తు తెలియని వ్యక్తి చెరువుకట్ట బ్రిడ్జి కింద మృతిచెంది ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. ఎత్తు 5.9అడుగులు, వయస్సు సుమారు 32నుంచి 35సంవత్సరాల వరకు ఉంటుందని, రంగు నలుపుగ ఉన్నట్లు తెలిపారు. దుస్తులు ధరించినట్లు అయితే కేవలం డ్రాయర్ నలుపురంగు, జుట్టు నలుపు రంగు అతని కుడి చేతికి కడెం, కాలు మీద నలుపు రంగు తాడు ఉన్నట్లు మృతుని శరీరంపై ఎలాంటి గాయాలు లేవని అన్నారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి



గిరిజన మహిళలను సన్మానిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



తిమ్మాపూర్ తండాలో గిరిజన దినోత్సవాన్ని జరుపుకుంటున్న దృశ్యం



చల్లగిద్దా తండాలో ఉరేగింపు నిర్వహిస్తున్న ఎంపీపీ అధ్యక్షురాలు కర్ర చాందీబాయి తదితరులు

# గిరిజనుల జీవితాల్లో వెలుగును నింపిన ఘనత సిఎం కెసిఆర్‌దే

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, జూన్ 17, ప్రభాతవార్త:** తండాలను పంచాయితీలుగా ఏర్పాటు చేసి గిరిజనుల జీవితాల్లో వెలుగును నింపిన ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం గిరిజన దినోత్సవ కార్యక్రమాన్ని తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు, వెలిమెల తండాలలో గిరిజన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా గిరిజన మహిళలతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి నృత్యాలు చేస్తూ గిరిజనులను ఉత్తేజపర్చారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని 5 తండాలలో స్వంత నిధులతో సేవాలాల్, భవాని మాత దేవాలయాలను నిర్మించినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి గిరిజనుడు ఆత్మగౌరవంతో జీవిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ప్రతి తండాలో సిసి రోడ్డు, ఇంటింటికి మంచినీటి సరఫరా లాంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు, వీధి లైట్లు, అంగన్‌వాడి కేంద్రాలు, పాఠశాలలు పూర్తయినట్లు పేర్కొన్నారు. విద్యారంగంలో గిరిజనులకు పెద్ద పీట వేసినట్లు గుర్తు చేశారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ రాములు గౌడ్, పటాన్‌చెరు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ విజయ్‌కుమార్, డిఆర్‌డిఏ పిడి శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ బి జయరాం, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, తండా వాసులు, నాయకులు పాల్గొన్నారు.

**మిర్జంపల్లి తండాలో..**

**జహీరాబాద్ (మొగుడంపల్లి), జూన్ 17, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం గిరిజన దినోత్సవాన్ని నియోజకవర్గంలోని మొగుడంపల్లి మండలంలోని మిర్జంపల్లి తండాలో ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు శ్రీ సంత్ సేవాలాలన మహారాజ్ ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తండాలో 20లక్షల రూపాయల ఎస్‌టి నిధులతో నూతన పంచాయితీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్బంగా గిరిజన మహిళలను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్‌డిఓ జయదేవ్, ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మాజీ ఎంపిపి అద్యక్షులు విజయ్‌కుమార్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ అధ్యక్షులు నారాయణ యాదవ్, ఇప్పెపల్లి సొసైటీ చైర్మన్ దాసిర మచ్చుందర్, సర్పంచ్ ఫోరం అధ్యక్షులు బంగారి సురేష్, గ్రామ సర్పంచ్ సీతాబాయి గోపాల్, మాజీ సర్పంచ్ నారాయణ యాదవ్, నాయకులు చిన్న, శ్రీకాంత్, ఎంపిడిఒ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



తారా కళాశాలలో సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న విద్యార్థుల దృశ్యం

**తిమ్మాపూర్ తండాలో..**



గిరిజనులతో కలిసి నృత్యం చేస్తున్న ఎమ్మెల్యే

**మనూర్, జూన్ 17, ప్రభాతవార్త :** మండలంలోని తిమ్మాపూర్ తండాలో రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం గిరిజన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపిడిఓ షాజియోద్దీన్ మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ భీమా నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు విఠల్‌రావు, నాయకులుమోహన్‌రెడ్డి, నర్సింలు, నాగేంద్రరావు పాల్గొన్నారు.

### గిరిజన తండాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**నారాయణఖేడ్, జూన్ 17 ప్రభాతవార్త:** గిరిజనుల ఆశయాలను సహకారం చేస్తూ తండాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని ఎంపీపీ అధ్యక్షురాలు కర్ర చాందీబాయి అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం నారాయణఖేడ్ మండల పరిధిలోని చల్లగిద్దా తండాలో సర్పంచ్ కర్ర సుశీల రమేష్ చౌహాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గిరిజన దినోత్సవంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రగతి పథంలో గిరిజన తండాలకు ప్రత్యేక గుర్తింపునిచ్చిన ఘనత మన ముఖ్యమంత్రి కేసీఆర్‌దే అన్నారు. ఎమ్మెల్యే ఎం. భూపాల్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గంలోని అన్ని గిరిజన తండాలు అభివృద్ధి చెందాయని, చల్లగిద్దా తండాలో రూ. ఒకకోటి 75 లక్షల ప్రగతి పనులు చేపట్టడం జరిగిందని ఆమె అన్నారు. తండాల్లో సీసీ రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగాణాలు, రైతు వేదికలు తదితర అభివృద్ధి పనులుచేట్టారన్నారు. తెరాస ప్రభుత్వ హయాంలో గిరిజన తండాలను నూతన పంచాయతీలుగా మార్చిన ఘనత మన ముఖ్యమంత్రిదే అన్నారు. అనంతరం భవాని మాత మందిరం ముందు బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. మందిర పూజా రిని, ఎంపీపీని ఘనంగా సన్మానించారు. బిఎస్ఎస్ అ ధ్యక్షులు కర్ర రమేష్, ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు, చల్లగిద్దా తండా వాసులు తదితరులు పాల్గొన్నారు.

### తారా కళాశాలలో సంస్కృతిక కార్యక్రమాలు

**సంగారెడ్డి టౌన్, జూన్ 17, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశా ల (ఎ)లో శనివారం ఎన్ఎస్ఎస్ఓ యూనిట్, సామాజిక శాస్త్ర విభాగాలు, హోప్ ఆధ్వర్యంలో తెలంగణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ సంస్కృతి ప్రతిభింబించేలా సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు తెలంగాణ బతుకమ్మ, బోనాలు, జాన పదాలు, భారతదేశంలోనే ప్రత్యేకమైనవని, తెలంగాణ సంస్కృతిక వార సత్వం భారత దేశంలో ప్రత్యేకతను కల్గినదని అతిథులు పేర్కొన్నారు. సంస్కృతిక కార్యక్రమాలను నృత్యాల రూపంలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆటక్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ ప్రవీణ, డాక్టర్ పద్మజ, డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ మంజుశ్రీ, డాక్టర్ విజయ, ఎన్ఎస్ఎసన అధికారులు డాక్టర్ జగదీప్ప, డాక్టర్ వెంకటేశం, డాక్టర్ అభిజిత్, డాక్టర్ సిద్దులు, శివదప్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణం విషయంలో మంత్రి మల్లారెడ్డిపై విమర్శలు సరికాదు

### - మంత్రి మల్లారెడ్డి భూమి పూజ చేస్తే కబ్జా చేస్తున్నారని అనడాన్ని తీవ్రంగా ఖండించిన వైనం

**శామీర్‌పేట, జూన్ 17, ప్రభాతవార్త**

తూంకుంటలోని స్వయంభు శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ (దేవస్థానం) భూమిలో గ్రామ ప్రజలతో పాటు యాదవ కులస్తుల కోరిక మేరకు శ్రీమల్లన్న ఆలయం పునర్నించటానికి మంత్రి మల్లారెడ్డి విచ్చేసి భూమి పూజ చేస్తే, ఆ ఆలయ పూజారి శ్రవణ్‌కుమార్ దేవాలయ భూములు మంత్రి కబ్జా చేస్తున్నారని అసత్య ప్రచారం చేస్తున్నారని, మంత్రిపై విమర్శలు చేయటాన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు ఆ గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తెలిపారు. శనివారం ఈ సందర్భంగ శామీర్‌పేట మండలం తూంకుంటలో వారు విలేకరులకు దేవాలయ భూముల వివరాలను, ధరణి ప్రకారం ఉన్న దేవాలయ భూమిని, శ్రీమల్లన్న గుడి పునర్నిర్మాణం విషయాన్ని వివరించారు. తూంకుంటలోని సర్వేనెంబర్ 357లో 9-25ఎకరాల దేవాలయ భూమి ఉందని దీనిలోనే స్వయంభు శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ఉండి ఈ దేవాలయ భూములలో శ్రీఅయ్యప్పస్వామి ఆలయం, శ్రీమల్లిఖార్జునస్వామి (శివాలయం) ఏళ్ల నుంచి ఉన్నట్లు తెలిపారు. అయితే శివాలయం (మల్లన్న) పూర్వం నుంచి చిన్నగా గుడి ఉండేదని ఈ దేవాలయ భూమిలో సుమారు 500గజాల స్థలంలో శ్రీమల్లన్న గుడిని నిర్మించటానికి గ్రామ ప్రజల, యాదవ కులస్థుల కోరిక మేరకు మంత్రి మల్లారెడ్డి విచ్చేసి శ్రీమల్లన్న గుడి నిర్మాణంకు భూమి చేసినట్లు తెలిపారు. అయితే మంత్రి మల్లారెడ్డి దేవాలయ భూములు కబ్జా చేస్తున్నారని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ పూజారి (అర్చకుడు) శ్రవణ్‌కుమార్ పేర్కొనటాన్ని తీవ్రంగ ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. ఇప్పటికే దేవాలయ భూములు చాలా వరకు కనుమరుగు అవుతున్నట్లు, అమ్ముకున్నారని, దేవాలయ భూమిలో శ్రీమల్లన్న ఆలయం నిర్మిస్తుంటే పూజారి వారి కుటుంబ సభ్యులు అడ్డుకుంటున్నారని అన్నారు. మంత్రి మల్లారెడ్డిపై విమర్శలు చేయటాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. దీనిలో పాల్గొన్న వారిలో తూంకుంట గ్రామ మాజీ సర్పంచు బి.దయాసాగర్‌యాదవ్, మాజీ ఎంపిపి బి.చంద్రశేఖర్‌యాదవ్, మాజీ సర్పంచు ఎ.నాగేశ్‌యాదవ్, మాజీ సర్పంచు బి.పద్మకృష్ణయాదవ్, నాయకులు ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, బి.సదానంద్ యాదవ్, ఎ.శ్రీనివాస్‌యాదవ్, కౌన్సిలర్ బి.రాజుయాదవ్, నాయకులు బి.పరమేశ్ యాదవ్, బి.మహేశ్‌యాదవ్, బి.దేవేందర్‌యాదవ్, బి.కుమార్‌యాదవ్, బి.సాయి యాదవ్, పలువురు పాల్గొన్నారు.



తూంకుంటలోని దేవాలయ భూమిలో శ్రీమల్లన్న గుడి నిర్మాణం చేస్తున్నామని, మా కోరిక మేరకు మంత్రి మల్లారెడ్డి వచ్చి భూమి పూజ చేశారని ఎలాంటి కబ్జాలకు పాల్పడటం లేదని విషయాన్ని విలేకరులకు వివరిస్తున్న ఈ గుడి గ్రామ ప్రజలకు సంబంధించిందని వివరిస్తున్న గ్రామ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు

**..దేవాలయ భూములను సర్వే చేయిస్తాం : ఇఒ వెంకన్న**

తూంకుంట స్వయంభు శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ భూములు కబ్జాలు అవుతున్నట్లు. పలు ఆరోపణలు ఉన్నందున త్వరలోనే ఎడి సర్వే చేయించటం జరుగుతుందన్నారు. అదే విధంగ ఆలయ కమిటీ ఏర్పాటు విషయంపై హైకోర్టు స్టే ఉన్నందున దానిపై కౌంటర్ దాఖలు చేయటానికి పై స్థాయి దేవాదాయ అధికారులకు రాసినట్లు ఆయన తెలిపారు. దేవాలయ భూములో గుడి నిర్మిస్తే అనుమతులు తీసుకోవాలని వారికి తెలిపినట్లు ఇఒ వెంకన్న తెలిపారు.

**..వేంకటేశ్వరస్వామి దేవాలయ భూమిలో శ్రీమల్లన్న గుడి ఎలా నిర్మిస్తారు..**

శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయ పరిధిలో ఈ దేవాలయ భూములలో శివాలయం (మల్లన్న) గుడి నిర్మాణంకు ఒప్పుకునేది లేదని పూజారి శ్రావణ్‌కుమార్ అన్నారు. గతంలోనూ శ్రీమల్లిఖార్జునస్వామి ఆలయం నిర్మిస్తామని పిలిచి చర్చలు జరిపారని, తాను ఒప్పుకోలేదన్నారు. ఆలయ లెటర్‌ప్యాడ్‌తో మల్లన్న ఆలయ నిర్మాణంకు బలవంతంగ పత్రం రాయించారని శ్రవణ్‌కుమార్ అన్నారు. ఇటీవలనే మంత్రి మల్లారెడ్డి వచ్చి దేవాలయ భూమిలో శ్రీమల్లన్న గుడి నిర్మించటానికి 400గజాల స్థలం ఇవ్వాలని అడగటం జరిగిందని, దానికన్నా ఎక్కువ స్థలంకు ప్రహరీ ఏర్పాటు చేస్తున్నారని ఎంత వరకు సబబు అని పూజారి శ్రావణ్‌కుమార్ అన్నారు. ఈ విషయంపై తాము న్యాయపోరాటం చేస్తామని ఆయన అన్నారు.

## ప్రజల భాగస్వామ్యతోనే ప్రగతి సాధ్యం : మంత్రి



వివిధ అభివృద్ధి పనులకు శంకుస్తావనలు చేస్తున్న మంత్రి, జెడ్పి చైర్మన్‌లు

**కందుకూరు, జూన్ 17, ప్రభాతవార్త:**

గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిదిలోని బంజరుగడ్డతాండలో రూ 20 లక్షల వ్యయంతో నిర్మించే ఉపరితల నీటి బాండాగారం, పెద్దమ్మ తాండలో రూ 20 లక్షల వ్యయంతో నిర్మించే జిపి భవనం రూ 10 లక్షల వ్యయంతో నిర్మించే భూగర్బ డ్రైనేజీ పనులకు జెడ్పిచేర్పర్సన్ డా అనితామరినాద్ రెడ్డిలతో కలిసి శంకుస్తాపనలు చేశారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతు గత అరు దశాబ్దాల కాలంగా జరుగని అభివృద్ధి ఈ తొమ్మిది సంవత్సరాల కాలం లోనే జరిగిందన్నారు. కేసిఅర్ నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశానికే రోల్ మాడల్‌గా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలలో ప్రజలు బాగస్వాములు కావాలని పథకాల ను సద్వినియోగం చేసుకుని ప్రగతి బాటలో నడవాలన్నారు. ప్రభు త్వానికి ప్రజల అండగా ఉంటే మరింత ఉత్సాహంతో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలుపడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పిటిసి జంగారెడ్డి, ఎఎంసి చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, అంజయ్యగౌడ్, మన్నె జయేందర్, దామోద ర్‌గౌడ్, లచ్చా నాయక్, పాండుగౌడ్, దేవి, అయా గ్రామాల సర్పంచ్ లు, ఎంపిటిసిలు నాయకులు అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గోన్నారు.

## ఇంట్లో పేలిన గ్యాస్ సిలిండర్

### -ఇద్దరికి తీవ్ర గాయాలు..సామాగ్రి దగ్దం

**శామీర్‌పేట, జూన్ 17, ప్రభాతవార్త**

అద్రాస్‌పల్లి గ్రామంలోని ఓ ఇంట్లో వంట గ్యాస్ సిలిండర్ ప్రమాదవశాత్తు పేలటంతో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. శనివారం మూడుచింతలపల్లి మండలంలోని అద్రాస్‌పల్లి గ్రామంలోని భాస్కర్ అనే వ్యక్తి ఇంట్లో ఈ ప్రమాదం జరిగింది. అయితే స్థానికుల కథనం ప్రకారం ఇంటి యజమాని సిలిండర్‌ను మారుస్తుండగ రెగ్యులేటర్ సరిగ్గా బిగించకపోవటంతోనే ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి సిలిండర్ పేలినట్లు తెలిపారు. ఈ ప్రమాదంతో ఇంట్లో ఉన్న వారంత బయటకు పరుగులు తీసినట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో ఇంటి యజమాని భాస్కర్‌కు, అతని కుమారునికి తీవ్రగాయాలు అయినట్లు తెలిపారు. వెంటనే చికిత్స నిమిత్తం వారిని ఆసుపత్రికి తరలించటం జరిగిందన్నారు. ఇంట్లో ఉన్న సామాగ్రి దగ్దం అయినట్లు పేర్కొన్నారు. అద్రాస్‌పల్లి గ్రామంలో జరిగిన ఈ సంఘటన అందరిని కలవరపర్చింది. ఈ విషయం తెలుసుకున్న వారంత బాధితుని ఇంటికి పెద్ద ఎత్తున చేరుకున్నారు. పెను ప్రమాదం తప్పిందని పలువురు పేర్కొన్నారు. ప్రాణాలతో బయటపడ్డారని అన్నారు. ఈ విషయం గ్రామంలో ప్రజలను ఆందోళనకు గురిచేసింది.



అద్రాస్‌పల్లిలో ఇంట్లో సిలిండర్ పేలిన సంఘ

### సర్పంచ్ తనయుడిని పరామర్శించిన జడ్పీటిసి

**న్యాల్‌కల్, జూన్ 17, ప్రభాతవార్త:** విద్యుత్ షాక్‌కు గురై చికిత్స పొందుతున్న మండలంలోని చాల్కి గ్రామ సర్పంచ్ కవిత చంద్రశేఖర్‌రెడ్డి తనయుడు సాయి వర్ధన్‌రెడ్డిని జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్ శనివారం పరామర్శించారు. హైద్రాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రిలో చేతకి శస్త్ర చికిత్స చేయించుకున్న సాయి వర్ధన్‌రెడ్డిని శనివారం స్వప్న భాస్కర్ ఆసుపత్రికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చి బాలుడిని పరామర్శిచారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మైనార్టీ సెల్ నాయకులు షఫియోద్దిన్ తదితరులు ఉన్నారు.

### కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడికి సన్మానం

**సదాశివపేట, జూన్ 17, ప్రభాతవార్త:** కురుమ యువత జిల్లా అధ్యక్షులు కొల్కురి ప్రవీన్‌కుమార్ కురుమ 44వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని శనివార కురుమ యువత ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రవీన్‌కుమార్ కురుమ బర్త్‌డే కేక్‌ను కట్ చేయగా అతిథులు, సన్నిహితుల, స్నేహితులు, కుటుంబ సభ్యులు హ్యాపీ బర్త్‌డే చెప్పారు. కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు బూరుగడ్డ నగేష్ కురుమ, ఆత్మకూరు రామాగౌడ్, సిహెచ్ శ్రీనివాస్‌గౌడ్, తాటిపల్లి పాండు కురుమ, మున్సిపల్ కౌన్సిలర్ ఆకుల శివకుమార్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కురుమ సంఘం బాధ్యులు సత్యనారాయణ కురుమ, గడ్డమీది సత్యనారాయణ, మల్లికార్జున్, రామచందర్, పెద్దాపురం శ్రీశైలం, రేగోటి సంగయ్య, ముత్కని రాములు, అంబారి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

### వనదుర్గభవాని మాతను దర్శించుకున్న చీఫ్ న్యాయాదిషులు

**పటాన్‌చెరువు, జూన్ 17, ప్రభాతవార్త:**

స్వయంభూగా వెలిసిన వనదుర్గా భవాని మాతను ఉన్నత న్యాయస్థానం చీఫ్ న్యాయాధిషులు ఉజ్జల్ భూయాన్ దంపతులు, వివిధ న్యాయస్థనాల న్యాయాదిషులు దర్శించుకున్నారు. శనివారం సాయంత్రం వారు ఏడుపాయలకు చేరుకోగా ఆలయ ఈఓ శ్రీనివాస్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వారు స్వయంభూగా వెలిసిన వనదుర్గాభవాని మాతను దర్శించుకొని ప్రత్యేక అర్చన, పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ ఈఓ శ్రీనివాస్ వనదుర్గా భవాని మాత చిత్రపటాన్ని అందజేసి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట పలు న్యాయస్థానాల న్యాయదిషులు, జిల్లా కలెక్టర్ రాజర్షి షాతో పాటు మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, డిఎస్‌పి సైదులు, పాపన్నపేట, కొల్చారం ఎస్ఐలు విజయ్‌కుమార్, శ్రీనివాస్‌గౌడ్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్‌స్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**చిన్నశంకరంపేట, జూన్17, పభాతవార్త:** బీఆర్‌స్ పాలపలోనే తండాలు అభివృద్ధి చెందాయని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని ఖాజాపూర్ తండా, కామారం తండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ముఖ్య మంత్రి కేసీఆర్ తండాలకు మౌలిక వసతులను కల్పిం చడంలో పెద్ద పీట వేశారన్నారు. తండాలకు రోడ్డు, నీరు అందించిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు. అనంతరం సేవాలాల్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి విజయశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో ప్రవీ ణ్, బీఆర్‌స్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, సర్పంచ్‌లు జంకుబాయ్, బు చమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, అంజిరెడ్డి, యాదగిరి వివిద గ్రామాల సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గోన్నారు.

## స్వలాభంకోసం దశాబ్ది ఉత్సవాలు

**చిన్నశంకరంపేట, జూన్17, పభాతవార్త:** బీఆర్‌స్ పార్టీ స్వలాభం కోసమే దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమణ ఆరోపిం చారు. శనివారం చిన్నశంకరంపేటలో నిర్వహించిన సమావేశంలో పాల్గోని మా ట్లాడారు. రాష్ట్ర ప్రజలను మోసం చేసి మూడోసారి అధికారంలోకి రావాలని ముఖ్య మంత్రి కేసీఆర్ విశ్వప్రయత్నాలు చేస్తుందన్నారు. దశాబ్ధి ఉత్సవాల పేరుతో ప్రజల సోమ్మును తగల పెడుతున్నారన్నారు. ఆ డబ్బులతో మండలంలోని చాలా గ్రా మాలకు రోడ్డు సౌకర్యాలు కల్పించవచ్చన్నారు. లక్ష రుణ సదుపాయం పేరుతో బీసీలకు సైతం ఎర వేశారని ఆరోపిం చారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడయం కాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు అంజాగౌడ్, చాకలి స్వామి, అంజయ్య, వెంకటేష్, ఉదయ్ కుమార్, అక్బర్, రాజు తదితరులు పాల్గోన్నారు.

## సమరయోధుల చిత్రపటాలు బహూకరించిన భాస్కర్ గౌడ్



సమరయోధుల చిత్రపటాలను అందజేస్తున్న దృశ్యం

**శంషాబాద్ జూన్17,ప్రభాతవార్త :**
శంషాబాద్ మండలంలోని పెద్దగోల్కొండ గ్రామపంచాయతీలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవనంలో స్వాతంత్ర సమర యోధులు జాతీయ నాయకుల చిత్రపటాలను ఏర్పాటు చేయాలని బిజెపి నియోజకవర్గం ఓబిసి సెల్ కన్వీనర్ అనగానే భాస్కర్ గౌడ్ అన్నారు. పలువురు స్వాతంత్ర సమరయోధులు జాతీయ నాయకుల చిత్రపటాలను శనివారం ఉదయం గ్రామ సర్పంచ్ కామునిబాయి లక్ష్మయ్యకు అందజేశారు. రెండు రోజుల క్రితం ప్రారంభించిన నూతన భవనంలో స్వాతంత్రం కోసం తమ ప్రాణా లను అర్పించిన మహనీయులను దేశం కోసం ఎనలేని సేవలు అందించిన జాతియ నాయకులను స్మరించుకోవడం కోసం వీటిని ఏర్పాటు చేయాలని భాస్కర్ గౌడ్ సూచించారు. సర్పంచ్ లక్ష్మయ్య మాట్లాడుతూ...భాస్కర్ గౌడ్ సూచన ఎంతో అభినందనీయమని స్వాతంత్ర కోసం ప్రాణాలను పృణప్రాయంగా భావించి ప్రాణాలు వదిలిన మహనీయులను నిరంతరం స్మరించుకుంటూ ఉండాలని పేర్కొన్నారు. నూతన పంచాయతీ కార్యాలయంలో రాజకీయాలకు అతీతంగా దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన వారి చిత్రపటాలను గౌరవ సూచకంగా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్ర మంలో బిజెపి సీనియర్ నాయకులు సలేకుల సురేష్ యాదవ్, బిజెపి శంషాబాద్ మండల ప్రధాన కార్యదర్శి కట్ట వెంకటేష్ గౌడ్, మంగలి స్వామి,మెట్టు లక్ష్మణ్ దాస్,భజన్ దాస్ రాఘవేందర్, చిలుకల శ్రీధర్,బంటు నవీన్,అల్లు అర్జున్ ,ఎం కార్తీక్ రెడ్డి,ఎం. శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన చైర్మన్,వైస్ చైర్మన్



**శంషాబాద్ జూన్17,ప్రభాతవార్త :**
శంషాబాద్ మున్సిపాలిటీలో ఘన వ్యర్థాల నివారణ కోసం కేటగేరి ల వారీగా చేపట్టిన కార్యక్రమానికి అవార్డు లభించడంతో మున్సి పల్ చైర్‌పర్సన్ కొలను సుష్మమహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,నార్సింగ్ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,మున్సిపల్ కమిషనర్ బోగేశ్వర్లు శనివారం ఉద యం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఘన వ్యర్థాల నివారణలో మున్సిపాలిటీకి అవార్డు లభించడంతో శుక్రవా రం నగరంలోని శిల్పకళా తోరణంలో జరిగిన కార్యక్రమంలో ము న్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ చేతుల మీదుగా అవార్డును అందుకు న్నారు. పట్టణంలో ఘన వ్యర్థాల నివారణ పచ్చధనం పరిశుభ్రత కోసం చేపట్టిన కార్యక్రమాలకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఎంతో సహకరించాలని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలిపిన వారిలో మున్సిపల్ కౌన్సిలర్ మేకల వెంకటే ష్ ముదిరాజ్,కో ఆప్షన్ మెంబర్లు అస్లం ఖాద్రి స్థానిక నాయకులు దేవరంపల్లి బుచ్చిరెడ్డి,జి.వై ప్రభాకర్ వీరమల్ల హనుమంతు, తదితరులు ఉన్నారు.

## తండాలో వెల్లివిరిసిన ఆనందోత్సవం

**-మాజీ ఉప సర్పంచ్‌ను సన్మానించిన సర్పంచ్**



స్వయంవరం తలపించేలా దండలు మార్చుకున్న సర్పంచ్ రాజ నాయక్,లలిత దంపతులు

**నందిగామ జూన్17,ప్రభాతవార్త :**
నందిగామ మండలం చాకలిధని గుట్ట తండాలో శనివారం జరిగిన గిరిజనోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. పండగ వాతావరణంలో అట్టహాసంగా జరిగిన ఈ వేడుకలకు ధన్‌సింగ్ తండా,అయ్యప్ప కాలనీ పెద్దగుట్టతండా,తాటిగడ్డ తండాలతో పాటు చాకలిధనిగుట్ట గిరిజనులు పెద్ద సంఖ్యలో హాజరైయ్యారు. ముందుగా గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూల మాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. సమావేశానికి విచ్చేసిన ముఖ్యఅతిథులను సర్పంచ్ జెట్టావత్ రాజ్ నాయక్ పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఉమ్మడి గ్రామపంచాయతీ రంగాపూర్ మాజీ ఉప సర్పంచ్ జెట్టావత్ లలితను సర్పంచ్ సన్మానిస్తుండగా గమనించిన జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్ కొద్ది నిమిషాల పాటు ఆపి ఇరువురు చేతులకు పూలదండలు ఇచ్చి స్వయం వర్గాన్ని తల పించేలా దండలు మార్పించడంతో సభా ప్రాంగణంపై ఉన్న ముఖ్య అతిథులందరూ ఒక్కసారిగా నవ్వులు పువ్వులై విరిశాయి. అనం తరం ఇరువురి దంపతులను ఆశీర్వదించారు. వేడుకలా జరిగిన గిరిజన దినోత్సవానికి చుట్ట పక్కల గిరిజన తండాల నుంచి అపూ ర్వ స్పందన లభించింది.

## నిధులు సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లెడు చౌదరిగూడ, జూన్ 17,(ప్రభాతవార్త):**
తాండాల అభివృద్ధి కోసం ప్రభుత్వం నుంచి విడుదల అవుతున్న నిధులను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ మహేష్‌బాబు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వాచ్యతాండలో నిర్వహించిన గిరిజనోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తాండాల అభివృద్ధిలో భాగం గ సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, క్రీడా ప్రాంగణాలు, పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసి అహ్లాదకరమై వాతవరణాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గాంగ్లీబా యి, ఎపిఓ ప్రవలిక, కో ఆప్షన్ సభ్యుడు కోనెరు నర్సింగరావు, పంచాయితీ కార్యదర్శులు కుమార్, రాజు. మల్లేష్, ఉన్నారు.



సమావేశం మాట్లాడుతున్న ఎంపిడిఓ మహేష్‌బాబు

# గిరిజనుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**కొత్తూర్, జూన్ 17, ప్రభాతవార్త :**
గిరిజనుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం కొత్తూర్ మండలంలోని ఏనుగు మడుగుతాండ, మల్లాపూర్ తండాలలో గిరిజన ఉత్సవాలను ఘనంగా నిర్వహిం చారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యేతో పాటు కొత్తూర్ ఇంచార్జ్ ఎంపీపీ శోభలింగంనాయక్, జడ్పీటీసీ ఎమ్మె శ్రీలతసత్యనారాయణలు హాజరయ్యారు. వారికి వైఎం తండా సర్పంచ్ అరుణరమేష్ ఆధ్వర్యంలో బతుకమ్మ, తెలంగాణ పూర్ణకుంభం, లంబాడీల వేషధారణలతో గిరిజన మహిళలు ఘనంగా స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన వైఎం తండాలో ట్రైబల్ వెలే ఫ్ర్ రూ.20లక్షల నిధులు, మల్లాపూర్ తండాలో ఎన్ఆర్ఈజీఎస్ రూ.20లక్షలు, మక్తాగూడ ఎన్ఆర్ ఈజీఎస్ రూ.20లక్షల నిధులతో గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గిరిజన ప్రత్యేక అభివృద్ధి చట్టాన్ని రూ పొందించి సుమారు 54వేల నిధులతో గిరిజన సంక్షేమ అభ్యున్నతి కొరకు కేటాయిం చామన్నారు. గిరిజనులు జనాభా ప్రాతిపదికన 6శాతం నుండి 10శాతం రిజర్వేషన్ పెంచామన్నారు. గిరిజనుల అభ్యున్నతికి అసెంబ్లీలో ఇచ్చిన హామీ ప్రకారం గిరిజ నులకు పోడు భూములు పట్టాలు ఇచ్చేందుకు చర్యలు చేపట్టిందన్నారు. గిరిజన విద్యార్థులకు 92గురుకులల పాఠశాలల ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. గిరిజన తండాలకు రోడ్లు, విద్యుత్ సదుపాయంతో పాటు గిరిజన భవనాల నిర్మాణం, బంజారా భవన్ నిర్మాణాలు చేసుకుని గిరిజన సంస్కృతి,, సంప్రదాయాలను వెలు గులోకి తీసుకొచ్చామన్నారు. తాండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి వారికి సమాజంలో తగిన గౌరవాన్ని తీసుకువచ్చామన్నారు. ఈకార్యక్రమంలో తహ



దశాబ్ది ఉత్సవాల్లో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

సీల్దార్ రాములు, ఎంపీడీవో శరత్‌చంద్రబాబు, నాయకులు రాంబాల్ నాయక్, వడ్డే బాలయ్య, సర్పంచులు రవినాయక్, కాట్న రాజు, చిర్ర సాయిలు, సత్తయ్య, ఎంపీటీసీలు డాకియా, రవీందర్‌రెడ్డి, చేగూర్ పీఏసీఎస్ వైస్ చైర్మెన్ మున్నూరు పద్మారావు, బీఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు కడల శ్రీశైలం, నేనావత్ గోపాల్‌నాయక్, లక్ష్మణ్‌నాయక్, దయ్యాల మల్లేష్, దయ్యాల పాండు, శ్రీరాములు, రాములుగౌడ్, పంచాయతీరాజ్ ఏఈ హేమంత్, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ సుబ్బారావు, మండల వ్యవసాయ విస్తరణ అధికారి అనిత, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోతి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీలు తదితరులు ఉన్నారు.

# చీకటి తండాలో వెలుగుల సూరీడు సిఎం కెసిఆర్

**-గిరిజనోత్సవంలో జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్**



చాకలిగుట్టతండా గిరిజనోత్సవంలో మాట్లాడుతున్న జడ్పీవైస్ చైర్మన్ గణేష్

**నందిగామ జూన్17,ప్రభాతవార్త :**
తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి మా తండాలో మా రాజ్యం కళల సాకా రం చేసిన సిఎం కెసిఆర్ కారణ జన్ముడని, చీకటి తండాలో వెలుగులు నింపిన సూ ర్యుడని జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు. శనివారం నందిగామ మండలం చాకలిధని గుట్ట తండా సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్ ఆధ్వర్యంలో గిరిజనోత్సవ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గణేష్ మాట్లాడుతూ...ఎల్‌హెచ్‌పిఎస్ నాయకుల పోరాట ఫలితంగా మా తండాలో మా రాజ్యం నినాదం స్ఫూర్తితో సిఎం కెసిఆర్ తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించడం జరిగిందన్నారు. గిరిజనుల ఆత్మగౌరవం కోసం హైదరాబాద్ నగరంలో బంజార భవనం నిర్మించడం చరిత్ర పుటల్లో నిలుస్తుందన్నారు. గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు కెసిఆర్ సర్కారు పెద్దపీట వేసిందన్నారు. గిరిజన అభివృద్ధే ప్రభు త్వ లక్ష్యమన్నారు. విద్య,వైద్యం,విద్యుత్ రంగాలలో గిరిజనులకు ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు.

### అట్టహాసంగా వేడుకలు ప్రారంభం

రాష్ట్ర అవతరణ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని శనివారం గిరిజ నోత్సవ ఉత్సవాలు అట్టహాసంగా ప్రారంభమైంది. చాకలిధని గుట్ట తండాలో జరిగిన వేడుకలకు ముఖ్యఅతిథులుగా హాజరైన జడ్పీవైస్ చైర్మన్ ఈట గణేష్ ,ఎంపిపి ఎం. ప్రియాంక,వైస్ ఎంపిపి ఎం.మంజుల పలువురు రాజకీయ ప్రముఖులను చెగూరు చైర్మన్ విఠల్,సర్పంచ్ జెట్టావత్ రాజు నాయక్,వార్డు సభ్యులు ఘనస్వాగతం పలికా రు. తమ అభిమాన నేత ఈట గణేష్ చాకలిధనిగుట్ట తండాకు చెరుకోగానే బాజాభ జంత్రీల మధ్య,టపాకాయలు కాలుస్తూ స్వాగతం పలికారు. ఈ వేడుకల్లో మేకగూడ ఎంపిటిసి రాజు నాయక్,తహసీల్దార్ అబ్దుల్ రహేమాన్,ఎంపిడివో బాల్ రెడ్డి,ఎపి ఎం యాదగిరి,ఉప సర్పంచ్ విస్లావత్ రాణి, ఎఎంసి డైరెక్టర్ గోపాల్,వార్డు సభ్యు లు తుల్జా జెమిని,గణేష్,శ్రీను నాయక్,నాయకులు కిషన్ నాయక్,తులసి రాం, రాందాసు నాయక్,జాంపా,తౌర్యా బిజెపి నేత మోహన్ సింగ్,ఎఇఓ వరలక్ష్మి, ఎం. రవి,బిచ్చానాయక్,కిషన్ నాయక్,రంగాపూర్ సర్పంచ్ రమేష్ గౌడ్,జెట్టావత్ లక్ష్మణ్ నాయక్,సోమ్లా నాయక్,ఈట ,ఎఈఓ వరలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

# రాబోయేది బహుజన తెలంగాణ

**-బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ నమ్మకాన్ని నిలబెడతా**

**-బిఎస్పీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విజయార్య క్షత్రియ**

**మొయినాబాద్, జూన్ 17 ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో రానున్నది బహుజన రాజ్యమేనని బిఎస్పీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి విజయార్య క్షత్రియ అన్నారు. రాష్ట్రంలో బహుజనుల చూపు బిఎస్పీ వైపు మళ్లిందని అన్నారు. రానున్న 2023 శాసనసభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బిఎస్పీ రాష్ట్ర ఎన్నికల సంబంధిత వ్యవహారాల బాధ్యునిగా కీలక పదవిలో నియ మించినందుకు విజయార్య క్షత్రియ శనివారం బిఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా విజయార్య క్షత్రియ ఇక్కడ మాట్లాడుతూ బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్ తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతను నిలబెట్టు కుంటానని అన్నారు. 2019 ఎన్నికల్లో బిఎస్పీ పార్టీ నుంచి చేవెళ్ల పార్లమెంటరీ నియోజకవర్గం నుంచి విజయార్య క్షత్రియ పోటీ చేశారు. రంగారెడ్డి జిల్లా కార్య దర్శిగా, చేవెళ్ల అసెంబ్లీ ఇన్‌చార్జిగా కూడా పని చేశారు. 2022 జూన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయార్య క్షత్రి య రాజకీయ అనుభవాన్ని గుర్తించి తన రాష్ట్ర కార్యవర్గంలో స్థానం కల్పించారు. రాజకీయ, పరిపాలన, న్యాయ సంబంధ విషయాల్లో ఎంతో అనుభవం ఉన్నందున రాష్ట్ర అధ్యక్షుడుకి కుడి భుజంగా, అత్యంత విశ్వాసపాత్రుడిగా విజయార్య క్షత్రియ



హైదరాబాద్ బిఎస్పీ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు బొకే అందజేసి కృతజ్ఞతలు తెలుపుతున్న విజయార్య క్షత్రియ

పని చేశారు. రానున్న ఎన్నికల బాధ్యతలు నిర్వహించేందుకు ఇప్పుడు తెలంగాణ స్టేట్ బిఎస్పీ ఎలక్షన్ అఫైర్స్ ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగిస్తూ నియమించారు. పార్టీ అభివృద్ధికి, రానున్న రోజుల్లో విజయానికి తన శక్తి వంచన లేకుండా పని చేస్తానని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

## యాచారం గ్రంధాలయాన్ని సందర్శించిన జిల్లా చైర్మన్ వెంకటరమణరెడ్డి



ఫోటో: గ్రంధాలయంలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర మ్న్ సత్తు వెంకటరమణరెడ్డి

**యాచారం, జూన్ 17 ప్రభాతవార్త**
గ్రంధాలయాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రత్యేక నిధులతో ఆధునికీకరణ చేస్తుందని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ సత్తు వెంక టరమణారెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రంలోని గ్రంధాలయాన్ని ఆయన మొదటిసారిగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం సిబ్బందితో ఇక్కడ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలల్లో భాగంగా ఈ నెల 20న విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రంధాలయ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపా రు. ఆధునిక యుగంలో గ్రంధాలయాలు నిర్వీర్యమవుతున్న స్థలంలో రాష్ట్ర ప్రభు త్వం, ముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి చొరవతో ఆధునికీకరణ చేయబడిన గ్రంధాల యాలను ఏర్పాటు చేసేందుకు ప్రోత్సాహం, కృషి జరగడ ం ఎంతోఎ అభినందనీ యమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పదుల సంఖ్యలో ఉన్న గ్రంధాలయాలు నేడు వందల సంఖ్యలోకి మారడం ఎంతో అదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, పిఎసిఎస్ చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ కార్యదర్శి మనోజ్‌కుమార్, లైబ్రేరియన్‌లు సత్యనారాయణ యాదయ్య, సిబ్బంది సత్త య్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**మేడ్చల్, జూన్ 17. ప్రభాతవార్త :** అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మేడ్చల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్‌లోని కల్లు దుకాణం సమీపంలో శనివారం ఉదయం మృతదే హన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటనా స్థలానికి తరలి వెళ్లిన పోలీసులు పరిశీలించి బీహర్ రాష్ట్రానికి చెందిన దుర్గేష్ (34)గా గుర్తించారు. కాగా అతనిని ఎవరో హత్య చేసి ఉంటారని పోలీసులు అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నా రు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని మేడ్చల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రైలు కిందపడి యువకుడు మృతి

**బషీరాబాద్,జూన్ 17,ప్రభాతవార్త:** ప్రయాణిస్తున్న రైలు బండి నుండి ఓ యువకుడు కిందపడి మృతి చెందిన సంఘటన శనివారం మధ్యాహ్నం బషీరాబాద్ మండల పరిధిలోని మంతట్టి రైల్వేస్టేషన్ సమీపంలో గల కెయం నం61/09-07నందు చోటుచేసుకుంది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతుడి వయస్సు 20నుండి25 సంవత్సరాలు ఉంటాయని,మృతుడి ఒంటిపై హ్యాష్ రంగు టి షర్టు, జిన్స్ ప్యాంటు ధరించి ఉన్నాడని,మృతుడి పూర్తి చిరునామకు సంబందించిన ఎలాం టి ఆధారాలు లేవని పేర్కొన్నారు. వికారాబాద్ స్టేషన్ మాస్టర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు ఈ నెంబర్ లపై 9553195100,9866846222 సంప్రదించాలని కోరారు.

## విద్య, వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత: చైర్మన్ కొండల్ రెడ్డి



అన్నోజిగూడ లక్ష్మీనర్సింహ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేస్తున్న చైర్మన్ బి. కొండల్ రెడ్డి తదితరులు.

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 17, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ శ్రీ లక్ష్మీనర్సింహ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో దాదాపు 152 మంది విద్యార్థులకు ప్రభుత్వం అందజేసి న పాఠ్యపుస్తకాలు, దుస్తులు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. పాఠశాలలో ఫర్నీచర్, తరగతి గదుల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న వసతు లను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్ చింతల రాజశేఖర్, బీఆర్ఎస్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్, ప్రధానోపాధ్యాయుడు శంకర్ నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న ఎస్ఐలకు సన్మానం..వీడ్కోలు



బదిలీపై వెళ్తున్న ఎస్ఐల సన్మానించి వీడ్కోలు పలుకుతున్న సీఐ మహేందర్‌రెడ్డి, ఎస్ఐలు

**ఘట్‌కేసర్, జూన్ 17, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహించి వివిధ పోలీస్‌స్టేషన్లకు బదిలీపై వెళ్తున్న పలువురు ఎస్ఐలకు సన్మానం చేసి వీడ్కోలు పలికారు. పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గురు ఎస్ఐలను శాలువాలలు, పూలదండలతో సన్మానించి అభినందించారు. ఇక్కడి నుంచి మీర్‌పేట్ పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్తున్న ఎస్ఐ జె.అశోక్‌కుమార్, చౌటుప్ప ల్‌కు వెళ్తున్న జి.ధనంజయ, బీబీనగర్‌కు వెళ్తున్న బి.సరితలను సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐలు అశోక్, సుధాకర్, నాగార్జున్‌రెడ్డి, గ్యానేందర్‌రెడ్డి, రామునాయక్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప పూజ



బద్దం సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అయ్యప్ప పూజ

**శంకర్‌పల్లి, జూన్ 17 ప్రభాతవార్త:** శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో శనివారం బద్దం సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పూజ ఘనంగా జరిగింది. పట్టణం మొత్తం స్వామియే శరణం అయ్యప్ప భజన తో మారుమ్రోగింది. అయ్యప్ప భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలో పాల్గొన్నారు. శబరి గిరీషునికి సతీష్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఈ పూజ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్‌కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురుస్వాములు, అయ్యప్ప భక్తులు కలిసి అయ్యప్ప భక్తిగీతాలతో ఆ ప్రాంతమంతా మోరుమ్రోగింది. ఈ కార్యమ్రంలో గుండా శేఖర్ గురుస్వామి, ప్రవీణ్‌కుమార్, జూలకంటి పాండురంగారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న ఎంపిపి

**కడ్తాల్,జూన్ 17 ప్రభాతవార్త :**
కడ్తాల్ మండల పరిధిలోని గడ్డమీది తండాలో తెలంగాణ అవతరణ దశా బ్ది ఉత్సవాల్లో భాగంగా గిరిజన దినోత్సవం సందర్భంగా ఎస్టీ కాంపో నెంట్స్ నిధుల నుండి 20లక్షల రూపాయలతో నూతన గ్రామ పంచా యతీ భవనానికి కడ్తాల్ ఎంపిపి దేపావత్ కమ్లిమోత్యనాయక్, సర్పంచ్ పాండు నాయక్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రతి గిరిజన తండాలను గ్రామ పంచాయతీ చేసి తండాలో కరెంటు, మంచినీటితో పాటు రోడ్లు ప్రతి గిరిజన తండాకు గ్రామ పంచాయతీ భవనం ఉండాలని మంత్రి చంద్రశేఖ ర్‌రావు నిర్ణయించారు. అందులో భాగంగానే శనివారం గడ్డమీది తండా లో భూమిపూజ చేయడం జరుగుతుందని చెప్పారు. సర్పంచ్ పాండు నాయక్, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడాలతో మానసికోల్లాసం



క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**కొత్తూర్, జూన్ 17, ప్రభాతవార్త :**
క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహంతో పాటు శారీరకంగా, మానసి కంగా దృడంగా ఉండటానికి ఎంతో దోహదపడుతుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యెల్లారం శేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం కొత్తూర్ మండలంలోని సిద్దాపూర్‌లో చెన్నారెడ్డి సన్స్ ప్రీమియర్ లీగ్ సీజన్ -8 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైన శనివారం ముగిశాయి. ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శేఖర్‌రెడ్డి రూ.15వేల నగదు, బహుమతితో పాటు మెమోంటో అందజేశారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ.... క్రీడల్లో గెలుపు ఓటమి సహజమని, ప్రతి ఒక్కరు కూడా గెలుపు ఓటములను ప్రోత్సాహించుకోవాలన్నారు. క్రీడల్లో గెలు పు, ఓటములు, నేటి ఓటమి, రేపటి విజయానికి నాంది అని అన్నారు. అందుకే చిన్నప్పుడే స్కూల్‌లో ఆటలు ఆడిపించేవారన్నారు. ఈకార్యక్ర మంలో మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ జంగయ్య, లక్ష్మ య్య, కుమార్, కాజా, మైసయ్య, హరికృష్ణ, హైమద్‌ఖాన్, తిరుపతి రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, శ్రీకాంత్, క్రీడాకారులు, గ్రామస్థులు ఉన్నారు.

## క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ



క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేస్తున్న ఎంపిటిసి శారదా శంకర్

**యాచారం, జూన్ 17 ప్రభాతవార్త**
మండల పరిధిలోని మల్కీజ్‌గూడ గ్రామానికి చెందిన క్రీడాకారులకు ఎంపిటిసి శారదా శంకర్ శనివారం రూ. 14 వేలు విలువ చేసే క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో యువతలో శారీరక ధారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. క్రీడలతో యువతలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయవచ్చన్నారు. క్రీడాకారులు మంచి ప్రతిభను చాటుకుని క్రీడల్లో రాణించి గ్రామానికి, మండలానికి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అబ్బయ్య, అనంతరెడ్డి, శేఖర్, ప్రవీణ్‌రెడ్డి, రామకృష్ణ, రాజశేఖర్, శంకర్, విక్రమ్, మహేష్, మధు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరి వృత్తిదారులందరికీ లక్ష రూపాయలు ఇవ్వాలి

**-దరఖాస్తు గడువు జూలై 15 వరకు పొడిగింపు**

**-కుమ్మర సంఘం మండల అధ్యక్షుడు కొండాపురం శ్రవణ్‌కుమార్**

**యాచారం, జూన్ 17 ప్రభాతవార్త**
కుమ్మర వృత్తిదారులందరికీ ప్రభుత్వం లక్ష రూపాయలు అందజేయాలని కుమ్మర సంఘం యాచారం మండల అధ్యక్షుడు కొండాపురం శ్రావణ్ కుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కుమ్మర వృత్తిదా రులకు ఆర్థిక సహాయంగా లక్ష రూపాయలు ప్రకటించినందుకు ధన్యవా దాలు తెలిపారు. ధరఖాస్తు చేసుకున్న కుమ్మర వృత్తిదారులకు ఆర్థిక సహాయం అందించాలన్నారు. గతంలో కాకుండా ఈ పథకం అందరికీ అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. కుల, ఆదాయ సర్టిఫికెట్స్ కొత్తవి తీసుకోవడానికి సమయం పడుతున్నందున ధరఖాస్తు తేదీ గడువును జూలై 15 వరకు పొడిగించినట్లు తెలిపారు. అంతే కాకుం డా వృత్తిదారుని వయస్సు 55 సంవత్సరాల నుండి 60 సంవత్సరాలకు పెంచాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కుమ్మర సంఘం మండల అధ్యక్షుడు కొండాపురం శ్రవణ్‌కుమార్

# తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత సిఎం కెసిఆర్‌దే


గిరిజన దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పి.నరేందర్‌రెడ్డి తదితరులు

బొంరాస్‌పేట్ మండలంలో..

**బొంరాస్‌పేట్, జూన్ 17 ( ప్రభాత వార్త ):** తండాలను పంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అని, గిరిజనం, సంక్షేమం ఘనం అని కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండల పరిధిలోని బాపన్‌చెరువు, మెడిచెట్టు, బుర్రితండాల్లో నిర్వహించిన గిరిజన దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. సమైక్య పాలనలో నిరాధారణకు గురై మౌలిక సదుపాయాలకు నోచుకోకుండా దుర్భర జీవితాన్ని గడిపిన గిరిజనులు నేడు ప్రత్యేక రాష్ట్రంలో సకల సౌకర్యాలతో దర్జాగా జీవిస్తున్నారన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లుగా గిరిజనుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూయించడం జరిగిందన్నారు. ఒకప్పుడు చెలిమ, చేదురు బావి నీళ్లే దిక్కుగా ఇబ్బందులకు గురైన గిరిజన తండాల్లో నేడు స్వచ్ఛమైన మిషన్ భగీరథ తాగునీటి సరఫరా జరుగుతుందన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ హేమీబాయి, జడ్పీటీసీ అరుణ దేశ్యు, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శేరినారా యణరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, అధికారులు,ఆయా తండాల ప్రజలు, పాల్గొన్నారు.


గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

పెద్దేముల్ మండలంలో..

**పెద్దేముల్, జూన్ 17, ప్రభాతవార్త:** గిరిజన తాండాలను గ్రామపంచాయతీలుగా చేసిన ఘనత సిఎం కేసిఆర్‌దేనని తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ గిరిజనోత్సవంలో భాగంగా శనివారం పెద్దేముల్ మండలంలోని చైతన్యనగర్‌లో రూ.20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ పోడు రైతులకు పోడు భూముల పట్టాలతో పాటు రైతుబంధు వర్తించేలా సిఎం కేసిఆర్ కృషిచేసారని గుర్తుచేశారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం నెంబర్‌వన్ స్థానంలో ఉందని అన్నారు. గిరిజన సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ నెంబర్ వన్ స్థానంలో ఉందని అన్నారు. సంక్షేమం, అభివృద్దే బిఆర్ఎస్ ప్రధాన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండ బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, యంపిడిఓ లక్ష్మప్ప, ఆయా గ్రామాల సర్పంచ్‌లు లలిత, మోహన్‌రెడ్డి,పాండు నాయక్. ఆర్.శ్రావన్, నాయకులు రుక్మాపూర్ రమేష్, రవినాయక్, డీలర్ లాలు, మొగులప్ప,అంగన్‌వాడి సూపర్‌వైజర్ మీనాక్షి తదితరులు పాల్గొన్నారు.


గిరిజనుల అభివృద్ధిని వివరిస్తున్న పంచాయతీ కార్యదర్శి

ధారుర్ మండలంలో...

**ధారుర్ జూన్17,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ దినోత్సవం వేడుకలను మండల పరిధిలోని పిసిఎం తండాలో సర్పంచ్ సునీత శంకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..ప్రత్యేక రాష్ట్రంలో గిరిజనుల జీవితాలలో వెలుగులు నింపిన గొప్ప నాయకుడు సిఎం కెసిఆర్ అని అన్నారు.గిరిజన జీవన ప్రమాణాలను మెరుగు పరిచే ఎన్నో వినూత్న కార్యక్రమాలు అమలు చేస్తూ గిరిజన బాంధవుడుగా గిరిజనుల మనస్సులో సుస్థిర స్థానాన్ని సంపాదించారిని తెలిపారు.అనంతరం పంచాయతీ కార్యదర్శి శివ గిరిజనుల అభివృద్ధిని ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్,ఎంపిడివో పంచాయతీ మండల ప్రత్యేక అధికారి మల్లేశం,గ్రామ ప్రత్యేక అధికారి పండరి రావు,పంచాయతీ కార్యదర్శి శివ,ఉప సర్పంచ్ సంతోష్,వార్డు సభ్యులు ,పంచాయతీ సిబ్బంది,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## మదనపల్లి పాత తండాలో సిసి కెమేరాల ప్రారంభం


సిసి కెమెరాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**శంషాబాద్ జూన్17,ప్రభాతవార్త :**
శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మదనపల్లి పాత తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శనివారం ప్రారంభించారు. శంషాబాద్ ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ కుమార్ నేతృత్వంలో రెండు లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయించిన సిసి కెమెరాలను జడ్పిటిసి నీరటి తన్వీరాజు ముదిరాజ్ ,ఎంపిపి జయమ్మ శ్రీనివాస్ ,వైస్ ఎంపిపి నీలం మోహన్ నాయక్‌లతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ...సిసి కెమెరాల ద్వారా నిరంతరం నిగా ఉండడంతో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని అన్నారు.కొన్ని ప్రాంతాల్లో నేరాలు జరిగిన నిందితులు తప్పించుకోలేని పరిస్థితులు ఏర్పాడ్డాయని ప్రకాష్ గౌడ్ తెలిపారు.ఇన్స్‌పెక్టర్ శ్రీధర్ కుమార్, మాట్లాడుతూ...ఒక కెమెరా 100మంది పోలీసులతో సమానమని కమ్యూనిటీ సిసి కెమెరాలు ఏర్పాటుకు సహకరిస్తున్న వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి గ్రామంలో ప్రతి వాడలో కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా 24 గంటల పాటు నిఘా ఉండడంతో ఆయా ప్రాంతాల్లో సంచరించడానికి నేరస్తులు భయపడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సైలు బలరాం నాయక్,సబిత,ప్రశాంత్ రెడ్డి,స్థానిక సర్పంచ్ రవీందర్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు


రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

**దౌల్తాబాద్, జూన్ 17 ( ప్రభాతవార్త ):**
దౌల్తాబాద్ మండల పరిధిలోని దేవరఫస్లాబాద్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు దస్తప్ప, రామకృష్ణారెడ్డి శనివారం హైదరాబాద్‌లో టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వెంకట్రాములు, కోటం రాములు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన వివిధ పార్టీల నాయకులు


బీజేపీలో చేరిన వివిధ పార్టీల నాయకులు

**దౌల్తాబాద్, జూన్ 17 ( ప్రభాతవార్త ):**
బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కూరవెంకటయ్య, ఆధ్వర్యంలో దౌల్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఐదురుగు బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో ప్రజలు విసుగు చెందారని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయం అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిఎం సహాయ నిధి చెక్కును అందించిన ఎమ్మెల్యే


సీఎం సహాయ నిధి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే

**కొడంగల్ రూరల్, జూన్ 17 (ప్రభాతవార్త) :**
మండల పరిధిలోని సంగాయిపల్లి, చిన్ననందిగామ, కోస్గి మండలంలోని పోలెపల్లి గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. శనివారం కొడంగల్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు అందించి ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం సహాయ నిధి నిరుపేదలకు ఎంతో భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పానాది బాటను పునరుద్దరించాలని తహసిల్దార్‌కు వినతి

**పెద్దేముల్, జూన్ 17, ప్రభాతవార్త:**
పెద్దేముల్ మండలం చైతన్యనగర్‌కు చెందిన కుక్కల హన్మంతు, కుక్కల ఆశప్ప పానాది బాటను ఆక్రమించి 28 మంది రైతులను పోలాలకు వెళ్ళకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని చైతన్యనగర్ వాసులు చెంచు నర్సిములు, చెంచు అంజిలయ్య, పోశప్ప,ఎల్లప్పశివయ్య, ప్రకాశం తదితరులు ఆరోపించారు. ఈ మేరకు శనివారం పెద్దేముల్ మండల తహసిల్దార్ విద్యాసాగర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రెవిన్యు వ్యవస్థ మొదలు పెట్టిన నాటి నుంచి సర్వే నెంబర్ 115లో మంబాపూర్ శివారు. రెగిండి శివారు, కొండాపూర్ శివారు మూడు గ్రామాలను కలిపి ఉందని అన్నారు. పానాది ఏర్పడిన సందర్బంలో చైతన్యనగర్ గ్రామం, అక్కడ భూములు ఏర్పడలేవని అన్నారు. సుమారు 35 సంవత్సరాల క్రితం అడవిని అసైన్డ్ భూములుగా చేసి ఒక్కో కుటుంబానికి రెండు ఎకరముల భూమి ఇవ్వడం జరిగిందని అన్నారు. అట్టి పానాదిని కుక్కల హన్మంతు, కుక్కల ఆశప్ప ఆక్రమించి తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తంచేశారు.115 సర్వే నెంబర్‌లో గల 130 ఎకరాలను సర్వే చేసి తమకు పానాది బాటను చూపించి తగిన న్యాయం చేయాలని పిర్యాదులో పేర్కొన్నారు.


తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న చైతన్యనగర్ వాసులు

# గిరిజనులను ఆదుకున్నది కెసిఆర్ ప్రభుత్వమే

**-గ్రామపంచాయతీ భవనం శంకుస్థాపనలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**తలకొండపల్లి జూన్17,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులను అన్ని రకాల ఆదుకున్నది కేవలం కెసిఆర్ ప్రభుత్వమేనని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.శనివారం దశాబ్ది ఉత్సవాల భాగంగా తలకొండపల్లి మండల పరిధిలోని గడ్డమీద తండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో 20లక్షల రూపాయలు మంజూరైన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ...గిరిజనుల కోసం ప్రత్యేక గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు.రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు ఇచ్చిన విధంగానే లంబాడి గిరిజన పంచాయతీలకు అన్ని నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేస్తున్నామన్నారు.అంతకుముందు గిరిజనులతో పెద్ద ఎత్తున ర్యాలీ డిజేలతో ర్యాలీ నిర్వహించి స్వాగతం పలికారు.అనంతరం శాలువాతో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కు మాజీ సర్పంచ్ దశరథ్ నాయక్,ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్,గడ్డమీద తండా సర్పంచ్ ఈశ్వర్ నాయక్,మాజీ రైతు కమిటీ అధ్యక్షుడు దశరథ నాయక్,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడినద,ఎంపిటిసి సరిత గణేష్,ఉప సర్పంచ్ శేష నాయక్ నాయకులు బీమ్లా నాయక్,చక్రి,ఎం లాల్ నాయక్,విజయ్ కుమార్ రెడ్డి, రమేష్,వెంకటయ్య,లింగం,శివ శంకర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.


గడ్డమీది తండాలో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న జైపాల్ యాదవ్

# నందివనపర్తిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే

**యాచారం, జూన్ 17 ప్రభాతవార్త**
మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే చేపట్టినట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పి. అంజయ్య, రాష్ట్ర కమిటీ సభ్యులు పుష్ప, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ గ్రామంలో ఇళ్ల లేక చాలా కుటుంబాలు ఒకే ఇంటిలో చిన్న చిన్న గదులు ఏర్పాటు చేసుకుని జీవిస్తున్నారన్నారు. కూలిపోయే దశలో ఉన్నటువంటి ఇళ్లలో నివసిస్తున్నారన్నారు. ఒక నిరుపేద కుటుంబం ఇళ్లు లేక గ్రామంలోని కమ్యూనిటీ హాల్‌లో నివసిస్తున్న పరిస్థితి నెలకొం దన్నారు. మరికొంత మంది ఇళ్ల స్థలాలు లేక, కొనుగోలు చేయలేని దుస్థితిలో ఉన్నారని, మరికొంత మంది ఇళ్ల స్థలాలు ఉన్నా ఇల్లు నిర్మించుకునే స్తోమత లేక మిన్నకుండిపోతున్నారన్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత ్వం ఆవాస్ యోజన పథకం కింద రూ. 10 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ చాలా మంది వృద్ధులు, వికలాంగులకు పెన్షన్ రావడం లేదని, ఉపాధి పని చేసిన కూలీలకు డబ్బులు రాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు అప్పులు తెచ్చి మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి ప్రభుత ్వం నేటికీ బిల్లులు మంజూరు చేయకపోవడంతో చేసిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతున్నాయన్నారు. వంశపారంపర్యంగా వస్తున్న, కొనుగోలు చేసిన, ప్రభుత్వం ఇచ్చిన భూములు నేటికీ ధరణిలో ఎక్కలేదన్నారు. ఇందు కోసం రైతులు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారన్నారు. సర్వేతో ప్రజలు ఎదు ర్కొ ంటున్న పలు సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, వీటి పరిష్కారానికి చొరవ చూపాలని ప్రభుత్వాన్ని కోరారు.


ఇంటింటి సర్వే నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

## దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుంది

**-బిఆర్ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు ప్రభాకర్**


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, సీనియర్ నాయకులు

**చేవెళ్ల, జూన్ 18 ప్రభాతవార్త:**
దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని బిఆర్ఎస్ చేవెళ్ల మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, సీనియర్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, మల్లారి రమణారెడ్డి, సర్పంచ్‌లు మోహన్‌రెడ్డి, సామ మాణిక్యరెడ్డి, జహింగీర్ అన్నారు. చేవెళ్ల మండలం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముందు చూపుతో ఒక విజన్ ఉన్న నాయకుడు, ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలు అర్థం లేనివని అన్నారు. చేవెళ్ల అభివృద్ధిని చూసి ఓర్వలేని కాంగ్రెస్ నాయకులు అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని అన్నారు. 60 ఏళ్ల కాంగ్రెస్ సుధీర్ఘ పాలనలో చేయలేని అభివృద్ధిని కెసిఆర్ పది సంవత్సరాల్లో చేశారని అన్నారు. కోడిగుడ్డు మీద ఈకలు పీకడం కాంగ్రెస్ నాయకులకే సాధ్యమైందని అన్నారు. రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, మళ్లీ ఎమ్మెల్యేగా గెలిచేది కాలె యాదయ్య అని అన్నారు.

## మహిళలతో కలిసి చిందేసిన ప్రకాష్ గౌడ్

**-మదనపల్లి పాత ,పెద్దతుప్రా తండాల్లో ధూందాంగా గిరిజన దినోత్సవం**

**శంషాబాద్ జూన్17,ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం శంషాబాద్ మండలంలోని మదనపల్లి పాత తండా,పెద్దతూప్రా తండాలలో గిరిజన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.గిరిజన మహిళలు సంప్రదాయ దస్తులు ధరించి పాటలు పాడుతూ నృత్యాలు చేయగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ వారితోపాటు అడుగులో అడిగేసి చిందులు వేశారు.దీంతో ఆయా తండాలలో ప్రజలు పార్టీ నాయకులు,కార్యకర్తలు నూతన ఉత్సాహం నెలకొన్నది.మండల పరిషత్ వైస్ ఎంపిపి నీలం మోహన్ నాయక్,మదనపల్లి పాత తండా సర్పంచ్ రవీందర్ నాయక్,పెద్దతుప్ర సర్పంచ్ ఆస్లి రాములు నాయక్,ఆధ్వర్యంలో గిరిజన దినోత్సవ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా మదనపల్లి పాత తండా గ్రామపంచాయతీ కార్యాలయానికి భూమి పూజ చేశారు.లంబాడ మహిళలు ఆనందంతో నృత్యాలు చేస్తూ అందరిని సంబరపరిచారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కూడా అందులో పాలుపంచుకున్నారు.రాజేంద్రనగర్ ఆర్డిఓ చంద్రకళ,శంషాబాద్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపిపి జయమ్మ శ్రీనివాస్,జడ్పిటిసి నీరటి తన్వీరాజు ముదిరాజ్,మదనపల్లి ఉప సర్పంచ్ పగడాల ఆంజనేయులు,మదనపల్లి కొత్త తండా సర్పంచ్ దేవా నాయక్,గ్రామాల సర్పంచ్‌లు ,ఎంపిటిసిలు,అధికారులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మళ్లీ యాదయ్యకే చేవెళ్ల టిక్కెట్

**- ధీమా వ్యక్తం చేసిన బిఆర్ఎస్ నేతలు**


శంకర్‌పల్లిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేతలు

**శంకర్‌పల్లి, జూన్ 17 ప్రభాతవార్త:**
చేవెళ్ల శాసనసభ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే కాలె యాదయ్యకే ఈసారి కూడా శాసనసభకు పోటీ చేసేందుకు బిఆర్ఎస్ అధిష్టానం టిక్కెట్ ఇస్తుందని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే సిఎం కెసిఆర్ ఈ మేరకు యాదయ్యకు హామీ ఇచ్చారని అన్నారు. శంకర్‌పల్లి మండలం, మున్సిపల్‌కి చెందిన ఆ పార్టీ నేతలు శనివారం నాడిక్కడ విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఈసారి ఎమ్మెల్యే యాదయ్యను తప్పకుండా గెలిపిస్తాయని అన్నారు. ఎన్నికలప్పుడు పార్టీలు మారే వారికి బిఆర్ఎస్ అధిష్టానం టిక్కెట్లు ఇవ్వదని అన్నారు. మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపి రంజిత్ రెడ్డి, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డిల ఆశీస్సులు ఎమ్మెల్యే యాదయ్యకు ఉన్నాయని అన్నారు. దీంతో మూడోసారి ఎమ్మెల్యేగా యాదయ్య హ్యాట్రిక్ సాధించడం ఖాయమని అన్నారు. కాలె యాదయ్య గత ఎన్నికల్లో 30 వేల మెజార్టీతో గెలిచారని, ఈసారి 60 వేల మెజార్టీ ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. విలేకర్ల సమావేశంలో ఎంపిపి గోవర్ధన్‌రెడ్డి, జడ్పీటిసి గోవిందమ్మ గోపాల్‌రెడ్డి, సొసైటీ చైర్మన్ బద్దం శశిధర్‌రెడ్డి, బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు వాసుదేవ్ కన్నా, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు అవార్డు

**ఆమనగల్లు, జూన్17, ప్రభాతవార్త:** ఉత్తమ సేవలందించిన ఆమనగల్లు మున్సిపాలిటీ కార్యాలయ సిబ్బంది పలువురులకు ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం జరుపుకున్న పట్టణ ప్రగతి కార్యక్రమంలో అవార్డులు పొందిన వారికి చైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, కౌన్సిలర్లు తల్లోజు విజయ్ కృష్ణ, దుద్దు కృష్ణయాదవ్, విక్రమ్‌రెడ్డి, కమీషనర్ శ్యాంసుందర్‌ల సమక్షంలో స్థానిక ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ జ్ఞాపిక, శాలువా, ప్రశంస పత్రాలను అందుకున్నారు. కాగా పన్నుల వసూలులో ఉత్తమ సేవలందించిన నల్లబోలు సాయికిరణ్ అవార్డును అందుకున్నారు. కార్యాలయ సిబ్బంది, పట్టణ ప్రజలు సాయిని ప్రత్యేకంగా అభినందించారు.


ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానం అందుకుంటున్న నల్లబోలు సాయికిరణ్

## యువత క్రీడల్లో రాణించాలి



క్రీడాకారులకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి

**షాబాద్, జూన్ 17, ప్రభాతవార్త :**
యువత క్రీడల్లో రాణించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. షాబాద్ ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా శనివారం పీఆర్ఆర్ మినీ స్టేడియంలో ఎంఏ, జీటీలకు మ్యాచ్ జరగగా అందులో అత్యధిక పరుగులు సాధించిన ఎంఏ టీంకు చెందిన సురేష్ 25బంతుల్లో 45పరుగులు సాధించినందుకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ.... నేడు ఆదివారం సాయంత్రం 4గంటలకు సినీహీరో కార్తికేయ చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామన్నారు. మారుమూల గ్రామాల్లోని యువత క్రీడల్లో రాణించేందుకు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. గ్రామీణ యువకులు క్రీడల్లో రాణించి మండలానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. క్రీడాకారులకు మావంతు సహాయసహకారాలు ఎప్పుడు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీలు కుమ్మరి చెన్నయ్య, గుండాల ఆశోక్, నాయకులు తమ్మలి రవీందర్, రవీందర్ నాయక్, నర్సింలు, కొండల్‌యాదవ్, కృషా ్ణరెడ్డి, జంగయ్య, సాయికృష్ణా రెడ్డి, శ్రీనివాస్, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## గిరిజనులు అన్ని రంగాల్లో ఎదగాలి

**-తెలంగాణ గిరిజనోత్సవంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ మనోహార్ రెడ్డి**


సమావేశంలో మాట్లాడుతున్న డిసిసిబి చైర్మన్ మనోహార్ రెడ్డి

**చౌడాపూర్ జూన్17,ప్రభాతవార్త :**
రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం తెలంగాణ గిరిజనోత్సవ కార్యక్రమాన్ని మండల పరిధిలోని గోగ్య నాయక్ తండాలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి జిల్లా డిసిసిబి చైర్మన్ బి.మనోహార్ రెడ్డి హాజరైయ్యారు.నూతనంగా నిర్మించబోతున్న గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు.గిరిజ మహిళలను సన్మానించారు.ఆయన మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసుకొని,అన్ని రకాలుగా అభివృద్ధి పథంలో తండాలు ముందుంటున్నాయని గిరిజ బిడ్డలు అన్ని రంగాలలో రాణించాలని గిరిజనులకు తన వంతు సహకారం అందిస్తానని మనోహార్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి,ఎంపిపి సత్యహరిచంద్ర,జడ్పిటిసి రాందాస్,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడినద,ఎంపిటిసి సంగీత,పంచాయతీ రాజ్ ఏఈ మని కుమార్,వైస్ ఎంపిపి రాజశేఖర్ గౌడ్, నాయకులు మలే కృష్ణ,మాజీ ఎంపిపి రాజప్ప,మొగులయ్య, రాంలాల్, గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.

## కళానైపుణ్యాలను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు : సర్పంచ్ పెంటయ్య

**పూడూరు, జూన్ 17, ప్రభాతవార్త :**
గ్రామీణప్రాంత మహిళల్లో ఉన్న కళానైపుణ్యాలను వెలికి తీసేందుకు ముగ్గుల పోటీలు ఎంతగానో ఉపయోగపడుతాయని సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య పేర్కొన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం పూడూరు మండలం పరిధిలోని తిర్మలాపూర్,రాకంచెర్ల గ్రామాల్లో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్లముందు ముగ్గుల వేసే సాంప్రదాయం పూర్వంనుండి వస్తోందని వివరించారు.ఇంటికి వాకిలిఅందం,వాకిట్లో ముగులు అందం.వీటిని మరువకుండా ఉండేందుకు ఇలాంటి ముగ్గుల పోటీలను నిర్వహించడం వల్ల ఆడపడుచులకు మరింత ప్రోత్సహించినట్లు అవుతుందని తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ పెంటయ్యతో కలిసి ముగుల పోటీల్లో విజేతలుగా నిలిచిన తిర్మలాపూర్,రాకంచెర్ల గ్రామాలకు చెందిన మీనా,అనితలకు మొదటి బహుమతి ఒక్కొరికి రూ.4వేల చొప్పున,శిరీష,వెంకటమ్మలకు రెండవ బహుమతి రూ.2వేల చొప్పున,కవిత,సువర్ణలకు మూడవ బహుమతి రూ.వేయి చొప్పున నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.


పూడూరు మండలం తిర్మలాపూర్ గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు నగదు బహుమతులను అందజేస్తున్న సర్పంచ్ కమ్లీబాయి పెంటయ్య తదితరులు